Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

గురువారం,మే 29, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ సతీమణికి కాన్పు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ప్రభుత్వ ఆసుపత్రి లో జిల్లా కలెక్టర్ సతీమణికి కాన్పు జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి లో జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ సతీమణి శ్రద్ధ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. కలెక్టర్ సతీమణి చాలకాలం గా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లోనే పరీక్షలు చేయించుకుంటున్నారు. కలెక్టర్ ప్రభుత్వ వైద్యం పై నమ్మకం పెంచారు.

# గులాబీలో కవిత కలకలం



**హైదరాబాద్, మే 28, (వాయిస్ టుడే)**

ఒకే ఒక్క లెటర్..ఆ తర్వాత..మీడియా ముందు స్టేట్మెంట్స్. కవిత ఎపిసోడ్ అటు బీఆర్ఎస్లో ఇటు తెలంగాణ రాజకీయాల్లో టాక్ ఆఫ్ది పాలిటిక్స్గా మారింది. ఇదే టైమ్లో కవిత..బీఆర్ఎస్లో అసంతృప్తిగా ఉన్నారని..కేటీఆర్, హరీశ్, సంతోష్తో ఆమెకు గ్యాప్ ఉందన్న టాక్ బలంగా వినిపించింది. అంతేకాదు ఆమె కారు దిగి సొంత కుంపటి పెట్టుకుంటారన్న ఊహాగానాలు వినిపించాయి. ఇప్పటికీ ఆ వార్తలు చక్కర్లు కొడుతూనే ఉన్నాయి. కానీ ఇంతలోనే కవిత చిన్న ట్విస్ట్ చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు ఫార్ములా ఈకార్ రేసులో ఏసీబీ నోటీసులు ఇవ్వడంపై ట్వీట్ చేసి మరోసారి చర్చకు దారి తీశారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికి, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే రేవంత్ సర్కార్ కుట్రపూరితంగా కేటీఆర్కు నోటీసులిచ్చిందన్నారు. కేటీఆర్కు ఏసీబీ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు కవిత. ఎవరెన్ని ఇబ్బందులు పెట్టాలని ప్రయత్నించినా తట్టుకొని నిలబడ్డ చరిత్ర కేసీఆర్ సైనికులదంటూ ఫైనల్ టచ్ ఇచ్చారామె.కవిత బీఆర్ఎస్ను వీడుతారని ప్రచార జరుగుతున్న నేపథ్యంలో..ఆమె కేటీఆర్కు ఏసీబీ నోటీసులు ఇవ్వడాన్ని ఖండించడం హాట్ టాపిక్ అవుతుంది. ఇంతకీ బీఆర్ఎస్లో ఏం జరుగుతుందన్న దానిపై ఆసక్తిరేపుతోంది. అయితే కవిత లెటర్ ఇష్యూపై కేసీఆర్, కేటీఆర్ ఫాంహౌస్లో రెండున్నగంటల పాటు చర్చించినట్లు వార్తలు వచ్చాయి. కాళేశ్వరం పుష్కరాలకు వెళ్లాల్సిన కవిత అర్థాంతరంగా ఆగిపోయారు. కేటీఆర్, కేసీఆర్ మీటింగ్ తర్వాత ఆమె తన కాళేశ్వరం పర్యటనను క్యాన్సల్ చేసుకోవడం చర్చనీయాంశం అయింది. అయితే కేసీఆర్ సూచనతోనే ఆమె తన టూర్ రద్దు చేసుకున్నారా లేక మీడియా ముందుకు మరోసారి రావడం ఇష్టం లేక ఆమెనే ఆగిపోయారా అన్నది హాట్ టాపిక్గా మారింది.మరోవైపు బీఆర్ఎస్ ఎంపీ దామోదర్రావు, న్యాయవాది గండ్ర మోహన్ రావు కవితతో భేటీ అయ్యారు. రెండు గంటలకు పైగా ఆమెతో చర్చించారు. అయితే వారిద్దరూ కవితతో ఉన్న సాన్నిహిత్యంతోనే ఆమెను కలిశారు తప్ప..కేసీఆర్, కేటీఆర్ల ప్రమేయం ఈ భేటీలో ఏమీ లేదని తెలుస్తోంది. అయితే కవితతో జరిపిన చర్చల సారాంశాన్ని, ఆమె మనోగతాన్ని మాత్రం ఆ తర్వాత గులాబీబాస్కు వారు చేరవేశారని అంటున్నారు. అయితే కేసీఆర్ మాత్రం కవిత అంశంపై ఏ మాత్రం తగ్గడం లేదని..ముఖ్యంగా లేఖ ఎలా లీక్ అయిందన్నది గుర్తించే పనిలో ఉన్నారని చర్చ జరుగుతోంది.అయితే తాను పార్టీలో ఎదర్కొన్న ఇబ్బందులు, అవమానాలను కవిత దూతల ముందు ఏకరువు పెట్టినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో కేసీఆర్కు సన్నిహితంగా ఉండే కొందరి వైఖరి వల్ల పార్టీకి నష్టం జరుగుతోందని ఆమె

(మిగతా 2వ పేజీలో)



# ఈసారి నలుగురికి అవకాశం

**హైదరాబాద్, మే28 (వాయిస్ టుడే)**

తెలంగాణలో కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. మంత్రివర్గం కూర్పుపై ఢిల్లీలో వరుస సమావేశాలు జరుగుతున్నాయి. కేబినెట్ లో ఆరు పదువులు ఖాళీ ఉండగా.. కొత్తగా నలుగురిని తీసుకోవాలని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం దక్కనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆ సామాజిక వర్గాలకు చెందిన నేతల పేర్లనుసైతం కాంగ్రెస్ హైకమాండ్ ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది.ఢిల్లీ టెన్ జన్పథ్లోని సోనియాగాంధీ నివాసంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పార్టీ వ్యవహారాల జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ భేటీ అయ్యారు. తెలంగాణ కేబినెట్ లో మొత్తం ఆరు ఖాళీలు ఉండగా అందులో ప్రస్తుతం ఐదింటిని భర్తీ చేయడానికి హైకమాండ్ అంగీకరించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన

(మిగతా 2వ పేజీలో)

# ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువు చాలా ముఖ్యం :: సీఎం రేవంత్



హైదరాబాద్ : జీవితంలో తొలి మెట్టు ఎక్కబోతున్న విద్యార్థినీ విద్యార్థులంతా కష్టపడి చదువుకుని భవిష్యత్తులో మరింతగా రాణించి రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. చదువుకోవడం ద్వారా కుటుంబానికే కాకుండా, సొంత ఊరికి, రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తేవొచ్చని ఉద్భోదించారు. బాబూ జగ్జీవన్రామ్ భవన్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ (%+ాఔ=జు×ూ%) ఆధ్వర్యంలోని ఎస్సీ గురుకులాల నుంచి ఐఐటీ, ఎన్ఐటీల్లాంటి ప్రఖ్యాత సంస్థల ప్రవేశాలతో పాటు వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 10 వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు అవార్డుల బహూకరణ, ఉత్తమ ఫలితాలు సాధించిన గురుకులాలకు ప్రోత్సాహకాలు అందించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి ముందుగా ప్రాంగణంలో విద్యార్థుల చిత్రకళా గ్యాలరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, “అసమానతలు తొలగించి సమసమాజం నిర్మించాలన్న ఆనాటి పోరాటయోధుల స్ఫూర్తితో ప్రభుత్వం పనిచేస్తోంది. గురుకులాల్లో చదువుకుంటున్న మా పిల్లలు రేపటి రోజున ఉన్నత శిఖరాలను అధిరోహించి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని కాంక్షిస్తున్నా. తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాప రెడ్డి పేరును తెలుగు యూనివర్సిటీకి, మహిళా విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరును, ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును.. ఇలా ఎందరో త్యాగమూర్తుల స్ఫూర్తితోనే సమసమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం పనిచేస్తోంది. జవహర్ లాల్ నెహ్రూ గారి,

(మిగతా 2వ పేజీలో)

# ఖరీఫ్ పంటలకు రూ.2లక్షల కోట్లకు పైగా ఎంఎస్పీ



న్యూఢిల్లీ, మే 28 : కేంద్ర కేబినెట్ బుధవారం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధాని మోడీ అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం అయింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.కేంద్ర కేబినెట్ ఏపీకి మరో వరం ప్రకటించారు. సుదీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్న బద్వేలు -నెల్లూరు మధ్య నేషనల్ హైవే నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిది. ఈ రహదారి కోసం రూ. 3653 కోట్లు మంజూరు చేశారు. ఈ ప్రాజెక్ట్ డిజైన్-బిల్డ్-ఫైనాన్స్-ఆపరేట్-ట్రాన్స్ఫర్ పద్ధతిలో నిర్మిస్తున్నారు. బద్వేలు-నెల్లూరు జాతీయ రహదారి 108 కి.మీ మేర ఉటుంది. %హూ=% కడప జిల్లాలోని గోపవరం గ్రామం ( నుంచి %ూూూ=% నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం పోర్ట్ జంక్షన్ వరకు ఈ హైవే ఉంది. ఈ రహదారి ఆంధ్రప్రదేశ్లోని మూడు ముఖ్యమైన పారిశ్రామిక కారిడార్లకు కనెక్టివిటీని అందిస్తుంది. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ లోని కొప్పర్తి నోడ్., హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ లోని ఒర్వకల్ నోడ్ , చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ లోని కృష్ణపట్నం నోడ్.. ఈ కనెక్టివిటీ లాజిస్టిక్స్ పనితీరు సూచిక ని మెరుగుపరుస్తుంది, రవాణా సామర్థ్యాన్ని పెంచుతుందిఈ రహదారి కృష్ణపట్నం పోర్ట్కు స్ట్రాటజిక్ కనెక్టివిటీని అందిస్తుంది వాణిజ్యం, ఎగుమతులు, మరియు దిగుమతులకు కీలకం. కృష్ణపట్నం పోర్ట్కు ప్రయాణ దూరాన్ని 142 కి.మీ. నుంచి 108.13 కి.మీ.కి తగ్గిస్తుంది,. దీనివల్ల ప్రయాణ సమయం ఒక గంట తగ్గుతుంది. ఈ రహదారి నిర్మాణం 20 లక్షల మాన్-డేస్ ప్రత్యక్ష ఉపాధి , 23 లక్షల మాన్-డేస్ పరోక్ష ఉపాధిని సృష్టిస్తుంది. ఈ కారిడార్ సమీపంలో

(మిగతా 2వ పేజీలో)

# మేడిగడ్డపై ఎన్ఎస్డీఏ రిపోర్ట్ అంతా బూటకమే



హైదరాబాద్, మే 28 : మేడిగడ్డ బ్యారేజీపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రాజెక్టుపై కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ ప్రశ్నించడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయింది అన్నారు. అశాస్త్రీయ నివేదికలతో బీఆర్ఎస్ నేతలపై బురదజల్లే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆరోపించారు. మేడిగడ్డపై ఇచ్చిన నివేదిక ఎన్ఎస్డీఏ నివేదిక కాదని, ఎన్డీయే నివేదిక అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.'క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే %చీణూూ% ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ సంస్థ తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు లాంటిదే. గతంలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదిక నుంచి, ఏడాదిన్నర దాకా సాగదీసిన తరువాత ఇటీవల సైతం ఎన్ఎస్డీఏ ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగడుగునా వ్యత్యాసాలు ఉన్నాయని, పొంతనలేని అంశాలు ఆ రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఈ విధంగా పనికిరాని రిపోర్టును పట్టుకుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి నిదర్శనం. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి పేరొస్తుందని.. రాజకీయ కక్షతోనే ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరం ను పక్కనపెట్టి సీఎం రేవంత్ రెడ్డి పాపం చేశారు. ఇప్పటికే సీఎం రేవంత్ నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా తెలంగాణలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. దాంతో 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్య చేసుకున్నారు.పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినా వేగంగా పునరుద్ధరించిన విషయం మరిచిపోయారు. మేడిగడ్డ విషయంలో మాత్రం 18 నెలలుగా మొత్తం ప్రాజెక్టునే కోల్డ్ స్టోరేజీలోకి నెట్టడం దుర్మార్గం. గత అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురద జల్లేందుకు బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు చేశాయి. అదే విధంగా ఇటీవల జరిగిన

(మిగతా 2వ పేజీలో)

మొదటిపేజీ తరువాయి)

## గులాబీలో కవిత కలకలం

ఆవేదన వ్యక్తం చేశారట. అంతే కాకుండా తన తండ్రి కేసీఆర్‌ను కలిసి మిగతా విషయాలు మాట్లాడతానని కవిత చెప్పినట్లు సమాచారం.కేసీఆర్ సమయం ఇస్తే పార్టీలో తన పాత్ర, పదవి, తన వర్గానికి పార్టీ పదవులు వంటి డిమాండ్స్‌ను కేసీఆర్ ముందు ఉంచాలన్న ఆలోచనలో కవిత ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే కేసీఆర్ మాత్రం ఇప్పట్లో కవితను కలిసేదే లేదని, ఆమెతో మాట్లాడేదే లేదని తెగేసి చెప్పినట్లు తెలుస్తోంది. ఓ వైపు ఇదంతా జరుగుతుండగానే..సింగరేణిలో కవిత తన సంఘాన్ని ఏర్పాటు చేయడం చర్చకు దారితీస్తోంది. సింగరేణి జాగృతి అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తూ ఎమ్మెల్సీ కవిత నిర్ణయం తీసుకున్నారు.పైగా కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా టీబీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామని ఆమె ప్రకటించడం కొసమెరుపు. మరోవైపు కవిత అనుచరులు మాత్రం..తెలంగాణ ఆవిర్భావం అయిన జూన్ 2నే అక్క పార్టీ పెట్టడం ఖాయమని..పార్టీ పేరు TBRS అని పూర్తి పేరు తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి అని ప్రచారం చేస్తుండటం కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో కవిత ఎపిసోడ్ ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాలి మరి.

## ఈసారి నలుగురికి అవకాశం

ముగించుకుని వచ్చినప్పటికీ విస్తరణకు ముహూర్తం మాత్రం ఇంకాఖరారు కాలేదు. శుభముహూర్తాలు ఈ నెల మొదటి వారంతో ముగియనుండటంతో ఈ రోజు విస్తరణ జరిగే అవకాశముందని కూడా కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేసీ వేణుగోపాల్, రాహుల్ గాంధీతో చర్చించిన అనంతరం విస్తరణకు రెడీ అయినట్లు సమాచారం.తెలంగాణ మంత్రివర్గ విస్తరణతోపాటు పీసీసీ నూతన కార్యవర్గం అంశాలను రాహుల్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అంతేకాక నాలుగు మంత్రి పదవుల భర్తీకి సంబంధించి ఏడుగురి పేర్లు ప్రయారిటీలో ఉన్నాయని వివరించారని, దానిపై లిస్ట్ కూడా అందజేసినట్లు సమాచారం. అదేవిధంగా నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు, తక్కువ సంఖ్యతో కూడిన పీసీసీ కార్యవర్గ లిస్ట్ ను సమర్పించినట్లు తెలిసింది. వేణుగోపాల్ తరువాత టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కూడా రాహుల్ తో భేటీ అయ్యారు. కేబినెట్ కూర్పు, పీసీసీ కార్యవర్గం, కవిత లేఖ, రాష్ట్రంలోని తాజా పరిస్థితులపై రాహుల్ ఆరా తీసినట్లు తెలిసింది.రాహుల్‌తో భేటీ తరువాత మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. మంత్రి వర్గ విస్తరణకు సంబంధించి ఇప్పటికే రెండు సార్లు మా అభిప్రాయాలను అధిష్టానానికి చెప్పామని, కేబినెట్ లో బీసీలకు ప్రాధాన్యం కల్పించాలని కోరినట్లు తెలిపారు. త్వరలోనే కేబినెట్ కూర్పు ఉంటుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. అయితే, ఒకటి రెండు రోజుల్లో పీసీసీ కార్యవర్గం ప్రకటన ఉంటుందని మహేశ్ గౌడ్ వెల్లడించారు.తెలంగాణ కేబినెట్ లో కొత్తగా నలుగురికి అవకాశం కల్పించేందుకు కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నాలుగు మంత్రి పదవులకుగాను ఏడుగురు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు, వీరిలో నాలుగు సామాజిక వర్గాలకు చెందిన నలుగురిని కాంగ్రెస్ హైకమాండ్ ఫైనల్ చేసినట్లు ప్రచారం జరుగుతుంది. వాస్తవానికి మంగళవారమే కేబినెట్‌లో చోటుదక్కించుకున్న వారి పేర్లపై ప్రకటన రావాల్సి ఉన్నా ఏఐసీసీ చీఫ్ మల్లిఖర్జున ఖర్గే అందుబాటులో లేకపోవడంతో వాయిదా పడినట్లు తెలిసింది.బీసీ కోటాలో వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్ పేర్లు వినిపిస్తున్నాయి. బీసీలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అందుకు అనుగుణంగా మంత్రివర్గంలో ఎంపిక చేయాలని కూడా అధినాయకత్వంతో రేవంత్ రెడ్డి చెప్పినట్లు తెలిసింది. ఇక హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతాలకు కూడా కేబినెట్ లో ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్ ఎక్కువగా వినిపిస్తుంది. అయితే దీనిపై ఇంకా నిర్ణయం జరగలేదంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లు కావస్తుండగా ఇప్పటి వరకూ విస్తరణ జరగక పోవడంతో నాయకుల్లోనూ, ఆశావహుల్లోనూ అసంతృప్తి ఎక్కువగా ఉంది. మల్లికార్జున ఖర్గే తో సమావేశం జరిగిన తర్వాత ముహూర్తం విస్తరణకు ఫిక్స్ అయ్యే అవకాశాలున్నాయని తెలిసింది.ఖర్గే ఈనెల 30న ఢిల్లీకి వస్తారని తెలుస్తోంది. ఆయన రాగానే మంత్రి వర్గం విస్తరణపై ప్రకటన వచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణపై ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే పలు దఫాలుగా వాయిదా పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణకు ఎప్పుడు మోక్షం లభిస్తుందోనని ఆశావహులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

## ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువు చాలా ముఖ్యం

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నాం. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారు. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువు చాలా ముఖ్యం. చదువులో మరో మెట్టు ఎక్కబోతున్న విద్యార్థుల ముందు రకరకాల రంగుల ప్రపంచం ఆకర్షణీయంగా ఉంటుంది. ఊహాగానాల్లో తిరగకుండా జీవితంలో 25 సంవత్సరాలు వచ్చే వరకు కష్టపడి చదువుకుంటే ఈ సమాజంలో గౌరవంగా బతకడానికి, భవిష్యత్తులో రాణించడానికి వీలవుతుంది. దారితప్పితే తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి వస్తుంది. చదువుకుంటే గ్రామం నుంచి రాష్ట్రం వరకు గర్వంగా బతికేలా చేస్తుంది. వందేళ్ల చరిత్రలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి తొలిసారి దళితుడిని వీసీగా నియమించాం. ఆ కోవలోనే సార్వత్రిక విశ్వవిద్యాలయానికి, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీకి, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్‌గా, విద్యా కమిషన్ చైర్మన్‌గా, రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా, రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా గతంలో ఎప్పుడూ లేని విధంగా దళిత బిడ్డలు ఈ పదవులు చేపట్టారంటే వారికి కేవలం కులంతోనే అవకాశాలు రాలేదు. వారు ఉన్నత స్థాయిలో చదువుకుంటే వచ్చాయి. దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు ఆత్మన్యూనతా భావాన్ని వీడాలి. ఆ లక్ష్యంతోనే రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడున్న గురుకుల పిల్లల్లో ప్రతిభ ఉంది. ఆత్మవిశ్వాసం ఉంది. భవిష్యత్తులో కచ్చితంగా రాణించగలుగుతారన్న నమ్మకం నాకుంది. కుటుంబానికే కాకుండా గ్రామానికి, దేశానికి పేరుప్రతిష్టలు తీసుకొస్తారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉన్నదని సంపూర్ణంగా విశ్వసించే వాడిని. కష్టపడి చదివితే రాణిస్తారు. మీరు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. మీ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని కోరుకుంటున్నా. మీకెప్పుడూ తోడుగా ఉంటా. భవిష్యత్తులో రాణించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా...” అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్రు, సలహాదారులు వేం నరేందర్ రెడ్డి , షబ్బీర్ అలీ , పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

## ఖరీఫ్ పంటలకు రూ.2లక్షల కోట్లకు పైగా ఎంఎస్‌పీ

ఆర్థిక కార్యకలాపాలను పెంచడం ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది.బద్వేలు-నెల్లూరు 4-లేన్ కారిడార్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ కమిటీ ఆన్ ఎకనామిక్ అఫైర్స్ రూ. 3,653.10 కోట్లను ఆమోదించింది. ఈ ప్రాజెక్ట్ డిజైన్-బిల్డ్-ఫైనాన్స్-ఆపరేట్-ట్రాన్స్‌ఫర్ మోడ్‌లో అమలు చేస్తారు. బద్వేలు-నెల్లూరు మధ్య 4-లేన్ నిర్మాణ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. జమ్మలమడుగు-మైదుకూరు మధ్య 4-లేన్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. మొత్తం %చీం%-67 కర్ణాటకలోని రామనగర్ నుంచి కృష్ణపట్నం పోర్ట్ ( వరకు 770 కి.మీ. విస్తరించి ఉంది, ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 395.89 కి.మీ. ఉందిఖరీఫ్ పంటలకు రూ.2లక్షల కోట్లకు పైగా ఎంఎస్‌పీని ప్రకటించింది. ఈ ఏడాది 8 రోజులు ముందుగానే రుతుపవనాలు భారత్‌లోకి ప్రవేశించాయి. అలాగే ఈ సంవత్సరం విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ముందుగానే సమాచారం అందించింది. ఈ నేపథ్యంలో అన్నదాతలకు మేలు చేకూర్చేలా మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్ పంటకు మద్దతు ధర కోసం రూ.2,07,000 కోట్ల రూపాయలు కేటాయించింది.అలాగే రైతు సంక్షేమం కోసం ఇంట్రెస్ట్ సబ్వేషన్స్ స్కీమ్ కూడా ప్రకటించింది. ఇక బద్వేలు- నెల్లూరు హైవే 4 లైన్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే వార్ధా బళ్లార్ష హైవే 4 లైన్ల నిర్మాణం, రత్లాం నాగాడా హైవే నాలుగు లైన్ల నిర్మాణానికి కేంద్రం శ్రీకారం చుట్టింది



## తనకు తెలుగు జాతే ముఖ్యం

# ఎన్ని జన్మలైనా ఇక్కడే పుడతా..

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి మే 28 : తనకు తెలుగు జాతే ముఖ్యమని, ఎన్ని జన్మలైనా ఇక్కడే పుడతానని ఎన్టిఆర్ ఆశయాలే టిడిపికి స్ఫూర్తి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. లోకేష్ ప్రవేశ పెట్టిన 6 శాసనాలు సరికొత్త చరిత్రకు నాంది అని అన్నారు. భవిష్యత్ తరాల కోసమే తెలుగుదేశం కుటుంబం 6 శాసనాలు అమలవుతయని చెప్పారు. ఈ సందర్భంగా కడపలో మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..40 శాతం మంది యువతకు గత ఎన్నికల్లో సీట్లిచ్చామని, ఇది చరిత్ర అని 61 మంది యువత ఎమ్మెల్యేలు, ఎంపిలుగా గెలిచారని అన్నారు. కార్యకర్తలే అధినేత అనేది ఇక టిడిపి సిద్ధాంతమని, 45 రోజుల్లో కోటికి పైగా సభ్యత్వం నమోదు చేసిన పార్టీ టిడిపి అని తెలియజేశారు. 2047 కు తెలుగుజాతిని ప్రపంచంలోనే ప్రథమస్థానంలో ఉంచాలని చెప్పారు. 40 ఏళ్లకు రోడ్ మ్యాప్ నకు రూపకల్పన చేసుకున్నామని అన్నారు.కోవర్టులను టిడిపిలోకి పంపితే మీ ఆటలు సాగవు అని "నేరస్తులు ఖబడ్దార్.. నా దగ్గర మీ ఆటలు సాగవు“ అని హెచ్చరించారు. వలస పక్షులు వస్తాయని.. పోతాయని.. కార్యకర్త శాశ్వతంగా ఉంటారని చెప్పారు. ఆర్థికంగా టిడిపి కార్యకర్తలను అభివృద్ధి చేసేందుకు ఆలోచిస్తున్నాం అని అన్నారు. అభివృద్ధికోసం కూటమి ఐక్యంగా ఉండాలని చంద్రబాబు కోరారు. 2029 లో మరింత మెజార్టీతో కూటమిని గెలిపించాలని, గతంలో సోషల్ రీ ఇంజనీరింగ్ చేసిన మంచి ఫలితాలు సాధించామని ఆనందం వ్యక్తం చేశారు. దళితులు, బలహీన వర్గాలకు పదవులు ఇచ్చామన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా మహిళలను అభివృద్ధి చేస్తామని, లక్ష మంది డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేస్తామని తెలిపారు. సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకరమైన కామెంట్స్ చేస్తే తాట తీస్తామని చెప్పారు. ఆగష్టు 15 నుంచి ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణమని, దీపం-2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు అండగా ఉంటామని, అరకు కాఫీకి బ్రాండ్ క్రియేటివ్ చేస్తున్నామని, పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## టీడీపీ మహానాడు పెద్ద డ్రామా : వైఎస్ జగన్



విజయవాడ : తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు మాజీ సీఎం జగన్. మహానాడు పెద్ద డ్రామా అని విమర్శించారు. రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి తాము ఈ పనిచేశామని టీడీపీ వాళ్లు ధైర్యంగా చెప్పుకోగలరా..? అని ప్రశ్నించారు. టీడీపీ వాళ్లు ఇచ్చిన మేనిఫెస్టోలు, బాండ్లు, కరపత్రాలు ఇప్పటికీ ప్రతి ఇంట్లో ఉన్నాయి.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తారని పేర్కొన్నారు. చంద్రబాబు మహానాడులో ఫోజులు ఇస్తున్నాడు.. టీడీపీ తెలుగు డ్రామా పార్టీ అంటూ కొత్త నిర్వచనం చెప్పారు.. సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు.. ఇచ్చిన హామీలు నెరవేర్చడం నిజమైన సత్తా అవుతుంది.. కడపలో మహానాడు పెట్టి.. జగన్ను తిట్టడం సత్తా ఎలా అవుతుంది..? అని నిలదీశారు. రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో అందరూ చూస్తున్నారు.. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. చంద్రబాబు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు జగన్.. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులను ప్రలోభ పెట్టి, బెదిరించి, భయపెట్టి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు.. చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలని అని విమర్శించారు.. కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చి ఆదాయాలు తగ్గి, ఖర్చులు పెరిగి, తీవ్ర సంక్షోభం ఉన్నా.. ఏరోజు కూడా వాటిని సాకులుగా చూపించలేదు.. ప్రజలకు చేయాల్సిన మేలు చేయకుండా పక్కనపెట్టలేదు.. ఎన్ని సమస్యలున్నా ప్రజలకు సంతోషంగా మేలు చేశాం.. ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని కూడా నెరవేర్చాం.. సీఎం కార్యాలయం నుంచి ప్రతి కార్యాలయంలోనూ కూడా మేనిఫెస్టో పెట్టాం.. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ దాన్ని అమలు చేసేట్టుగా చేశాం.. 99శాతం హామీలను అమలు చేశాం.. అంత గొప్పగా ప్రజలకు మేలు చేశాం.. అందుకనే అప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశామని స్పష్టం చేశారు వైఎస్ జగన్.



## రాజ్యసభకు కమల్‌హాసన్.. ప్రకటించిన సిఎం స్టాలిన్

చెన్నయ్ మే 28 : హీరో, మక్కన్ నీది మయ్యమ్ పార్టీ అధ్యక్షుడు కమలహాసన్‌ను రాజ్యసభకు వెళ్లనున్నారు. తమ రాజ్యసభ అభ్యర్థిగా కమల్ హసన్ పేరును అధికార పార్టీ డీఎంకె ప్రకటించింది.2024 ఎన్నికల సమయంలో డిఎంకె పార్టీతో కమల్ పొత్తు పెట్టుకున్నారు. ఇందులో భాగంగా చేసుకున్న ఒప్పందం ప్రకారం 4 రాజ్యసభ సీట్లలో ఒక సీటును కమలహాసన్ మక్కల్ నీది మయ్యం(ఎంఎన్ఎం) పార్టీకి ఇచ్చేందుకు డిఎంకె అధినేత, సిఎం స్టాలిన్ అంగీకరించారు. దీంతో కమల్ హాసన్ ను రాజ్యసభకు పంపించాలని డిఎంకె పార్టీ నేతలు ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలుస్తోంది. కమల్ తోపాటు మరో ముగ్గురిని కూడా రాజ్యసభ అభ్యర్థులుగా ఆ పార్టీ ప్రకటించింది.



## తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్

హైదరాబాద్, మే 28: తెలంగాణహైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) పేరును కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది.అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) 1965, జూలై 7న జన్మించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తరవాత 2001లో జార?ండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార?ండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార?ండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితులయ్యారు. ఇక 2022 నుంచి 2023 వరకు జార?ండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి పొందారు.

## మేడిగడ్డపై ఎన్ఎస్‌డీఏ రిపోర్ట్ అంతా బూటకమే

బీఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలని మేడిగడ్డ బ్యారేజీ తుది నివేదిక పేరిట కొత్త డ్రామాకు తెరతీశారు. ప్రాజెక్టు ప్లాన్ నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం. ఇకనైనా మేడిగడ్డ బ్యారేజీపై బురదజల్లడం మాని, ఎల్ అండ్ టీ అభ్యంతరాలకు తెలంగాణ ప్రభుత్వంగానీ, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలని’ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో మేడిగడ్డ కుంగుబాటు అంశం బయటకు రావడంతో బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల్లో ప్రతికూలంగా మారిందని ఆ పార్టీ నేతలు పలుమార్లు చెప్పారు. సరైన నివేదిక కాదని కేటీఆర్ మరోసారి ఆరోపించారు.

# విత్తన కల్తీలపై... అధికారుల శీ తకన్ను...!

**గ్రామ స్థాయిలో కల్తీ వ్యాపారుల కదలికలపై నిఘా కరువు....**

**డీలర్ షాప్ ల వరకే పరిమితమవుతున్న టాస్క్ ఫోర్స్ తనిఖీలు..**

**గ్రామ స్థాయి నుండి పట్టు బిగించాలంటున్న నిపుణులు....**

**విలేజ్ టాస్క్ ఫోర్స్ కమిటీ ల ఏర్పాటుకు 100% సహకరిస్తామంటున్న ఆదర్శ రైతులు**



హైదరాబాద్ : మే 28 ( వాయిస్ టుడే) రాష్ట్రం లో వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడానికి నెల రోజుల ముందే నకిలీ విత్తన వ్యాపార సామ్రాజ్యం జూలు విదల్చడం ప్రతీ ఏడు పరిపాటిగా మారింది. రాష్ట్రం లో గత నెల రోజులుగా స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీ లు వివిధ జిల్లాల్లో నకిలీ విత్తనాలను పట్టుకుంటున్న సంఘటనలను పరిశీలిస్తే నకిలీ విత్తన ముఠాల ఆటకట్టించే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఎన్ని ఎత్తుగడలు వేస్తున్నా, సిబ్బందిని ఎంతగా అలెర్ట్ చేస్తున్నప్పటికీనీ నకిలీ విత్తన వ్యాపారులు ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ రాష్ట్రం లో గుట్టు చప్పుడు కాకుండా నకిలీ విత్తనాలను రవాణా చేయడం, చడీ చప్పుడు లేకుండా అమాయక రైతులకు ఈ నకిలీ విత్తనాలను అంటగట్టడం ఏ రేంజి లో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు అని వ్యవసాయ రంగ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి ఏటా వర్షాకాలం సీజన్ ప్రారంభంలో నకిలీ విత్తనాల కట్టడికి సంబంధించి జిల్లా యంత్రాంగం వ్యవసాయ మరియు పోలీస్ అధికారులతో సమీక్షలు సమావేశాల నిర్వహణ, స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీల ఏర్పాటు పేరిట తొలుత కొన్ని రోజుల పాటు హడావుడి చేసి, అనంతరం ఇతర పనులలో బిజీగా మారడం చూస్తూనే ఉంటాము. టాస్క్ ఫోర్స్ కమిటీలు సైతం తమ పర్యవేక్షణను ఫర్టిలైజర్ షాపుల తనిఖీల వరకే పరిమితం చేయడం సర్వసాధారణం అయింది. దీంతో గ్రామ స్థాయిలో తాత్కాలిక విత్తన ఏజెంట్ ల అవతారం ఎత్తి, నకిలీ విత్తన వ్యాపారులతో చేతులు కలిపి, చాప కింద నీరు లా కల్తీ విత్తనాలను అమాయక రైతులకు అంటగడుతున్న స్థానిక ఏజెంట్లు టాస్క్ ఫోర్స్ అధికారుల నిఘా నుండి సులువుగా బయటపడుతున్నారని, ఈ ఏడాదిలో గత నెల రోజుల్లో వరుసగా పట్టుబడుతున్న నకిలీ విత్తన వ్యాపారులు అందరూ గ్రామస్థాయిలో తాత్కాలిక ఏజెంట్లుగా పని చేస్తున్నవారే కావడం సమస్య తీవ్రతను తెలియపరుస్తుంది. దీనికి తోడుగా రాష్ట్రం లో ఉన్న కేవలం 600 ల మంది వ్యవసాయ అధికారులతో మొత్తం 10,400 ల పైచిలుకు గ్రామాలలో నిఘా ఉంచడం వ్యవసాయ శాఖకు కత్తి మీద సాము లా మారింది. ఒక్కో మండల వ్యవసాయ అధికారి తన పరిధిలో ఉండే సుమారు 25 నుండి 30 గ్రామాలలో కల్తీలపై స్పష్టమైన నిఘా ఉంచడం సాధ్యపడదు. దీనికి తోడు వీరు రెగ్యులర్ విధులు కూడా నిర్వర్తించాలి రావడం తో నకిలీలపై నిరంతర నిఘా ఉంచడం సాధ్యపడదు.

**ఇటీవల పట్టుబడిన కొన్ని కల్తీ విత్తనాల సంఘటనలను పరిశీలిస్తే....**

వివిధ మల్టీనేషనల్ కంపెనీల నుండి జన్యు మార్పిడి మొక్కజొన్న విత్తనాలను కొనుగోలు చేసిన ములుగు జిల్లా వాజేడు, కన్నాయిగూడెం, వెంకటాపురం, తాడ్వాయి మండలాలకు చెందిన 959 ముంది రైతులకు సంబంధించిన 2178.68 ఎకరాల మేర మొక్కజొన్న పంటలు ఫెయిల్ అవ్వడం రాష్ట్రంలో అలజడికి కారణమైంది.

మే నెల 25 న కరీంనగర్ జిల్లా నుండి కాగజ్ నగర్ కు వెళ్తున్న ఐచర్ వాహనంలో కల్తీ పత్తి విత్తనాలు తరలిస్తున్నట్టుగా వచ్చిన ముందస్తు సమాచారంతో ఆసిఫాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు వాహనాన్ని తనిఖీ చేసి 60 లక్షల రూపాయలకు విలువైన 20 క్వింటాళ్ల నకిలీ పత్రికనాలను పట్టుకోవడం జరిగింది.

ఏప్రిల్ 6 న ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి లో రూ.10.50 లక్షల విలువచేసే మూడు క్వింటల్లా నకిలీ పత్తి విత్తనాలను సీజ్ చేయడం జరిగింది.

మార్చి నెల లో మంచిర్యాల జిల్లా అచలాపూర్ లో ఐచర్ వ్యాను నుండి కార్ లోకి దింపుతున్న 2.47 క్వింటాళ్ళు, కొండాపూర్ లో గుడిమల్ల చంద్రయ్య ఇంట్లో 50 కిలోలు తో కలిపి నెల వ్యవధిలో ఇదే జిల్లాలో రూ.16 లక్షల విలువైన నకిలీ పత్రిక విత్తనాలను పోలీసులు సీజ్ చేయడం జరిగింది.

మార్చి 3 న మంచిర్యాల జిల్లా భీమిని మండలం క్రాస్ రోడ్డు లో రూ.6.85 లక్షలు విలువచేసే 2.74 క్వింటాల నకిలీ విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఇవన్నీ పరిశీలించగా రాష్ట్రంలో ఇప్పటివరకు పట్టుబడుతున్న నకిలీ విత్తనాలలో సింహ భాగం గ్రామస్థాయిలో నివసించే తాత్కాలిక ఏజెంట్ల ద్వారానే సరఫరా మరియు పంపిణీ జరుగుతున్నట్టుగా తెలుస్తుంది. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం నియమిస్తున్న టాస్క్ ఫోర్స్ కమిటీలు, వ్యవసాయ అధికారులు కేవలం ఫర్టిలైజర్ షాపుల తనిఖీ వరకు మాత్రమే పరిమితం కాకుండా అంతర్రాష్ట్ర మరియు అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టులు, గ్రామాలు, మండలాలను గుర్తించి 100% డోర్ టూ డోర్ తనిఖీలు చేపట్టడం తో ఇటు కల్తీ విత్తనాల గురించి రైతులకు అవగాహన ఏర్పడేలా చేయడంతో పాటు, అటు కల్తి వ్యాపారుల గుండెల్లో గుబులు పుట్టించే అవకాశం ఉందని వ్యవసాయ రంగం నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు గాను ప్రస్తుతం రాష్ట్రం లో ఉన్న సుమారు 600 ల మంది మండల వ్యవసాయ అధికారులతో పాటుగా క్లస్టర్ స్థాయిల్లో పనిచేస్తున్న మరో 2600 మంది వ్యవసాయ విస్తరణ అధికారులను సైతం ఈ కల్తీ విత్తనాల నిరోధక కార్యక్రమం లో భాగస్వాములను చేస్తూ గ్రామ స్థాయి నుండి కల్తీలపై నిఘా నేత్రాలను కట్టుదిట్టం చేసే దిశగా వ్యవసాయ విస్తరణ అధికారులు, పోలీసు శాఖ అధికారి, పంచాయతీ సెక్రటరీ మరియు గ్రామ ఆదర్శ రైతు తో కూడిన విలేజ్ టాస్క్ ఫోర్స్ కమిటీ లు ఏర్పాటు చెయ్యాల్సిన అవసరం ఉంది.

అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ అభిప్రాయపడుతున్నట్లుగా ప్రస్తుతం అమలులో ఉన్న విత్తన చట్టం మరియు విత్తన నియంత్రణ చట్టాలకు లోబడి అధికారులు కష్టపడి అసలు దోషులను పట్టుకున్నా వారికి కోర్టు లో శిక్షలు పడేలా చేయడానికి చాలా ఎక్కువ సమయం తీసుకోవడం మరియు బాధితులకు సత్వర న్యాయం చేయడంలో, సత్వర కనీస ఆర్థిక ప్రయోజనాలు ఇప్పించడం లో ఈ పురాతన చట్టాలు విఫలం అవుతున్నాయని, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఈ విత్తన చట్టాలను బలోపేతం చేస్తూ తెలంగాణ నూతన విత్తన చట్టాల రూపకల్పనకు వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు చేసింది. ఈ దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది మంది నిపుణులతో తెలంగాణ నూతన విత్తన చట్టం-2025 కు సంబంధించిన ముసాయిదా రూపకల్పనకు కమిటీ వేసి జూన్ 2వ తారీఖు లోగా డ్రాఫ్ట విడుదలకు ఆదేశించింది. ఈ రాబోవు తెలంగాణ నూతన విత్తన చట్టం లో ఐనా అమాయక రైతులను మోసం చెయ్యాలని చూసే దోషులకు సత్వరమే కఠిన శిక్షలు పడేలా చట్టాలు చేయడం తో పాటుగా, నకిలీల కారణంగా నష్టపోయిన రైతు లకు సత్వర న్యాయం మరియు ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చే విధంగా ఉండాలని రైతులు ఆకాంక్షిస్తున్నారు.

కసిరబోయిన లింగయ్య యాదవ్ : తెలంగాణ ఆదర్శ రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

నకిలీ విత్తన వ్యాపారులు రైతులను ఆర్థికంగా కోలుకోలేని దెబ్బతీస్తున్నారు. ఈ విషయంపై రైతులకు సమగ్రమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. నకిలీ విత్తన వ్యాపారుల ఆట కట్టించడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన విత్తన చట్టం రూపొందిస్తున్న విషయం అందరికీ విధితమే. టాస్క్ ఫోర్స్ కమిటీలు గ్రామాలలో డోర్ టు డోర్ కార్డన్ సెర్చ్ చేయాల్సిన అవసరం ఉంది. గ్రామ స్థాయిలో విలేజ్ టాస్క్ ఫోర్స్ కమిటీల ఏర్పాటులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆదర్శ రైతులం వ్యవసాయ శాఖకు 100% మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము.

# సంతోష్ కుమార్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

## సికింద్రాబాద్ నియోజక వర్గం మున్నూరు కాపు సంఘం చేపూరి వెంకటేశ్వర రావు



హైదరాబాద్ బీమే 28(వాయిస్ టుడే): సికింద్రాబాద్ నియోజక వర్గం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చేపూరి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో మున్నూరు కాపు బిడ్డ బి. సంతోష్ కుమార్ మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు బుధవారం నిత్యావసర వస్తువులతో పాటు కొంతమేరకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిల్లి శ్రీనివాసరావుతో చర్చించి మహా సంఘం తరపున సహాయం చేస్తామని ఇచ్చిన హామీని నిజం చేశామని అందుకు గర్వపడుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చోక నారాయణ, బల్గురి శంకర్, మరియు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక స్ఫూర్తిని నింపిన ముదిత 3.0

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు**

**ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రదానం**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: గీతం వార్షిక ఆనందం, శ్రేయస్సుల వేడుక 'ముదిత 3.0' సామూహిక స్ఫూర్తిని చాటింది. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయ ఆతిథ్య విభాగం బుధవారం ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, సహాయ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని, విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రదర్శన, దీర్ఘకాలిక సేవ, గుర్తింపుకు నోచుకోని వారి సేవలను గుర్తించి, వెలుగులోకి తెచ్చి, వారిని అవార్డులతో సత్కరించడంతో పాటు ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనల మేళవింపుగా సాగింది. గత ఏడాదిగా చేపట్టిన కీలకమైన మైలురాళ్ళు, విజయాలను వార్షిక నివేదికలో ఏకరువు పెట్టారు. ఆడియో విజువల్ (ఏవీ), క్యాట్స్, ప్రాజెక్టులు, ఆర్థిక, భద్రత తదితర ఇతర విభాగాలు వేడుకను సజావుగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాయి.

వేడుకలకు మించి, అన్ని విభాగాల మధ్య సహాయ సహకారాల ప్రాముఖ్యతను ముదిత 3.0 గుర్తుచేసింది. ఆయా విభాగాల లక్ష్యాలు, విలువలు, సేవా స్ఫూర్తిని పంచుకోవడం ద్వారా సమన్వయంతో పనిచేసినప్పుడు, అవి గీతం దార్శనికతకు జీవం పోస్తాయన్నారు. నిజాయితీ, కరుణ సంస్కృతిపై ముందుకు సాగే అసాధారణమైన జ్ఞాన ఆధారిత సంస్థగా మార్పు తీసుకురావడం తమ లక్ష్యంగా వారు పేర్కొన్నారు. ముదిత ద్వారా, గీతం దాని విజయాలను మాత్రమే కాకుండా, సహకార సంస్కృతిని, దాని పురోగతిని నడిపించే భాగస్వామ్య ఉద్దేశ్యాన్ని కూడా వేడుకగా జరుపుకుంటుందని తెలిపారు. విశ్వవిద్యాలయం నిరంతర వృద్ధికి దోహదపడే ప్రతి వ్యక్తి యొక్క ఐక్యత, అంకితభావాల ప్రాధాన్యతను ఈ కార్యక్రమం చాటి చెప్పింది. ఈ కార్యక్రమంలో హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు. చాలామంది సిబ్బంది బాగా పనిచేస్తున్నారని, దానిని కొనసాగించాలని సూచించారు. అత్యుత్తంగా సేవలందించిన సిబ్బందికి అవార్డులను ఇచ్చి సత్కరించారు. ముదిత, కేవలం విజయాల వేడుకగా మాత్రమే కాకుండా, గీతంను ముందుకు నడిపించే ఐక్యత, స్థితిస్థాపకత, భాగస్వామ్య లక్ష్యం యొక్క వేడుకగా ఓ శాశ్వత ముద్రను మిగిల్చింది.

# ఫలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కృషి

**పటాన్చెరు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం 200 కోట్ల రూపాయల నిధుల మంజూరు**

**త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్చెరు : మినీ ఇండియాగా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం 200 కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను పటాన్చెరులో ఏర్పాటు చేయాలని కోరుతూ గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని తెలిపారు. పాఠశాల ఏర్పాటు కోసం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 993 లో 25 ఎకరాలు కేటాయించాలని ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు.

ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల ఏర్పాటు కోసం 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తూ జీవో విడుదల చేసిందని తెలిపారు. ఆధునిక వసతులు అత్యాధునిక ప్రమాణాలతో ఏర్పాటయ్యే రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా పేద మధ్యతరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# 1200 మంది యువకులు ప్రాణత్యాగం చేసి తెలంగాణ సంపాదించింది ఆంధ్ర రాయల సీమ వాళ్ళు..




తెలంగాణ ప్రజలమీద దౌర్జన్యం చేసి గూండాయిాసం చేసి తెలంగాణ ప్రజల ఆస్తులను లూటి చేసి మోసం చేసి లక్షల కోట్లు ఆంధ్ర రాయల సీమ కు దోసుకోపోతున్నారు సుబ్బారెడ్డి అను ఆంధ్ర వాలే ఫ్రీ లాంచ్ పేరుతో కోట్లకు టోకరా చేసినటులు తెలంగాణ వాళ్ళను బెదిరిచి గూండాలతో భూములు. కబ్జా చేస్తున్నటులు: దాదాపు 100 మంది ఆంధ్ర రాయల సీమ గూండాలను హైదరాబాద్ లో పోసిస్తున్న ప్రజలను బెదిరేస్తున్నాడు ఇదివరకు మోసం చేసిన వాళ్ళను ఈ చట్టం ఏమి చేయలేక పోతుందని అయితే గరిష్టంగా అరెస్ట్ చేస్తారు బెయిల్ తీసుకోని బయటకు వొచ్చి చీటర్లు అందరు మల్లి మోసం చేస్తున్నారనీ0 60,70 సంవత్సరముల నుండి బెయిల్ తీసుకొని అయిగ మోసాలు చేస్తూనే యున్నారు న్యాయ స్థానాల్లో కోట్ల కొద్దీ మోసం కేసులు ములుగుతున్నవని ఇంత వరకు 1 8 కూడా మోసగాళ్లకు సీక్సా పడలేదని మోసం చేసి ఆయిగా బ్రతుకవచ్చు అని సుబ్బారెడ్డి నమ్మకం అన్ని అయన తెలిపారు.



# అమీన్పూర్ పోలీస్ స్టేషన్లో సీఐ నరేష్ ఆధ్వర్యంలో బుధవారం పిస్ కమిటీ సమావేశం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: అమీన్పూర్ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ మీటింగ్లో పాల్గొన్నా అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్.... విషయమేమనగా రాబోవు రోజుల్లో జరగబోయే బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకొని హిందూ నాయకులతో మరియు ముస్లిం నాయకులతో అమీన్పూర్ పోలీస్ స్టేషన్ లో సీఐ నరేష్ ఆధ్వర్యంలో బుధవారం పిస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిఎస్పి ప్రభాకర్ హాజరై హిందూ ముస్లిం సోదరులకు తన అమూల్యమైన సందేశం చేశారు

ఈ కార్యక్రమంలో అమీన్పూర్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ అమీన్పూర్ ప్రాంతంలో ముస్లింలు హిందువులు కలిసిమెలిసి ఎంతో చక్కగా అన్ని పండుగలు చేసుకుంటారని తెలియజేశారు ఇంతవరకు ఈ ప్రాంతంలో ఎలాంటి మతపరమైన సమస్యలు రాలేదని అన్నారు ఇకముందు కుడా రాకుండా చూసుకోవాల్సిన అవసరం మనందరిపైన మరియు పోలీస్ డిపార్ట్మెంట్ పైన ఉందని తెలియజేశారు ముందుగా మనం అందరం భారతీయులం తర్వాతనే మన మతాలని అన్నారు ముందుగా మనఅందరం భారతీయులమని మరిచిపోవద్దని అన్నారు ఈ కార్యక్రమంలో అమీన్పూర్ బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...



# శ్రీ మల్లన్న మిల్క్ పాయింట్.. ప్రారంభించిన బాబా ఫాసిఉద్దీన్..

జూబ్లీహిల్స్ 28 మే (వాయిస్ టుడే): బొరబండ సైడ్ 1కాలనీలోని మిల్క్ పాయింట్ ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్ బోరాబండ కార్పొరేటర్ బాబా ఫసిఉద్దీన్.. షాప్ యజమాని.. అశోక్ యాదవ్.. కార్పొరేటర్ ను సన్మానం చేశారు..

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 29 మే 2025

# కూల్చివేతలతో రోడ్డున పడ్డ చిరు వ్యాపారులను ఆదుకోవాలి

## జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించిన మాధవరం కాంతారావు

కూకట్ పల్లిబీ మే 28(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ సర్కిల్ పరిధిలోని కూడలి నుంచి ఆంజనేయ నగర్ వెళ్లే దారిలో రోడ్డు విస్తరణలో భాగంగా కొన్ని రోజుల క్రితం జీహెచ్ఎంసీ అధికారులు తొలగించిన దుకాణదారులకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు కోరారు. బుధవారం బాలాజీ నగర్ 115 డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మూసా పేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ తో కలిసి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ గత 30 ఏండ్ల క్రితం నుంచి రోడ్డు పక్కనే 8 మంది దుకాణదారులు ఇక్కడ వ్యాపారం నిర్వహిస్తున్నారని, ఈ దుకాణాలను నాడు బండారు దత్తాత్రేయ ఎంపీగా, ఎమ్మెల్యే పీజేఆర్ హయాంలో ఎంపీ, ఎమ్మెల్యేల నిధులతో దుకాణ సముదాయాలను నిర్మించడం జరిగిందన్నారు. ఎంతో కాలంగా వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న జీవిస్తున్న వారిని జీహెచ్ఎంసీ అధికారులు ముందస్తు ఎటువంటి సమాచారం లేకుండా, నోటీసులు ఇవ్వకుండానే తొలగించి ఆస్తి నష్టం చేశారని అన్నారు. రోడ్డు విస్తరణ తరువాత మిగులుతున్న రోడ్డు పక్కనే ఉన్న 20 ఫీట్ల స్థలాన్ని బాధిత దుకాణదారులకు కేటాయించి న్యాయం చేయాలని కోరారు, అనంతరం కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ మాట్లాడుతూ ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఏండ్ల నుండి వ్యాపారం చేస్తూ కుటుంబాలను పోషించు కుంటున్న వీధి వ్యాపారుల దుకాణాలను తొలిగించిడం అన్యాయమని, బాధితులకు



సత్వర న్యాయం జరిగేలా చూడాలని అదేవిధంగా ఆంజనేయ నగర్ కాలనీలోగల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాలనీవాసులకు ఉపయోగపడేలా పార్కును ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ను కోరగా వారు సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెపి సీనియర్ నాయకులు గున్నాల వినోద్ కుమార్, మల్లేష్, తూము శైలేష్ కుమార్, ఐలయ్య యాదవ్, నర్సింగ్, కృష్ణ, సోమశేఖర్, భగవంత్, గోపి, రాము, సత్యనారాయణ,పి కిషోర్, సూరిబాబు, ప్రేమ్, సంతోష్, జగదీష్, ప్రశాంత్, శ్రావణ్, రేణుక తదితరులు పాల్గొన్నారు.





## స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన మూసాపేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఉప్పు రాము

కూకట్ పల్లిబీ మే 28(వాయిస్ టుడే): దివంగత ముఖ్యమంత్రి తెలుగు ప్రజల గుండెచప్పుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 102వ జయంతిని పురస్కరించుకుని, టిడిపి మూసాపేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఉప్పు రాము బాలాజీ నగర్ డివిజన్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు రాజకీయ, సినీ రంగాల్లో తనదైన ముద్ర వేసిన మహానుభావులు. ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత, సేవా దృక్పథం అందరికీ ఆదర్శంగా నిలుస్తాయి. ఎన్టీఆర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జైహింద్ సభను విజయవంతం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు

కూకట్ పల్లిబీ మే 28(వాయిస్ టుడే): నేడు జరగబోయే జైహింద్ సభ కార్యక్రమాన్ని ఘనవిజయంగా నిర్వహించాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో మేడ్చల్‌లోని కేజీఆర్ కన్వెన్షన్ హాల్‌లో జిల్లాకు చెందిన ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు జాతిని, తెలుగువారి గుర్తింపుని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు

### జనసేన నాయకుడు ప్రేమ్ కుమార్

కూకట్ పల్లిబీ మే 28(వాయిస్ టుడే): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా టిడిపి నాయకులు అట్లూరి దీపక్ చౌదరి , కొల్లూరి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు కెపిహెచ్బి కాలనీ జేఎన్టీయూ దగ్గర గల నందమూరి తారక రామారావు విగ్రహానికి కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ తారక రామారావు కళారంగాలకు బడుగు, బలహీన వర్గాలకు జీవితాంతం సేవ చేశారని, తెలుగు జాతిని తెలుగువారి గుర్తింపుని ప్రపంచానికి చాటి చూపించి తెలుగువారి గౌరవాన్ని కాపాడారని ఇటువంటి పేదల పెన్నిధి మళ్లీ మనలో పుట్టాలని కోరుకుంటూ రామారావు ఆదర్శాలను ప్రతి ఒక్కరు పాటించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ పులగం సుబ్బు ,బలిజేపల్లి శంకర్రావు, టిడిపి నాయకులు అయినంపూడి శివన్నారాయణ, ప్రవీణ్ , రవి , కిషోర్ బాబు మరియు టిడిపి నాయకులు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## రజితోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

### టీజేఎఫ్ రజితోత్సవ సభను విజయవంతం చేయాలి మారుతి సాగర్

కంటోన్మెంట్ : మే 28 (వాయిస్ టుడే ప్రతినిది): తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 31న జలవిహార్ లో జరగబోయే రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలని టి జే ఎఫ్ ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ తెలిపారు. తిరుమలగిరిలోని జయలక్ష్మి గార్డెన్లో జరిగిన సమావేశంలో రజతోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. రజతోత్సవ సభ సంబరాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు జర్నలిస్టులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పడిన ప్రధమ జర్నలిస్టు సంఘముగా తెలంగాణ జర్నలిస్ట్ పోరం చేసిన పోరాటాలు త్యాగాలు, ఉద్యమాల నేపథ్యంలో రజతోత్సవ సభ జరగనున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేశామని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన అనంతరం యూనియన్ తరపున జర్నలిస్టుల అభ్యున్నతికి సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు కార్యనిర్వహణ కార్యదర్శి నవీన్, కోశాధికారి యోగానంద్,టెంజు కార్యదర్శి రమణ, ఐ జే యూ కార్యవర్గ సభ్యుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.కంటోన్మెంట్ సీనియర్ జర్నలిస్టులు మూర్తి రవి కుమార్, విక్రమ్, శ్రీకాంత్ ముదిరాజ్, అశోక్,రాములు,రమణ, మురళీ,సతీష్,రాజయ్య, వంశీ, శ్రీకాంత్, సుధీర్,భాస్కర్,రమేష్,సుధీర్,ప్రవీణ్,వాసు,వెంకటేష్,వెంకట్,బాబురావు, రవి,మల్లికార్జున్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అక్రమ-చొరబాటు దారులను ఏరివేయాలి...

### భారతదేశం నుండి తరిమి వేయాలి.....



సికింద్రాబాద్: అక్రమ వలసదారులను భారతదేశం నుండి తరిమి వేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ భారత్ నేషనలిస్ట్ ఫోరం, జాతీయ వాదుల సంయుక్త ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పేరాల చంద్రశేఖర్, సినిమా ఆర్టిస్ట్ కళ్యాణి, ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు హైందవి రెడ్డి రాంబాబు తదితరులు హాజరై మాట్లాడారు. మన దేశంలో ఉన్న శరణార్థులకు అక్రమ చొరబాటు దారులకు తేడా ఉందని, మానవతా దృక్పదంతో సహాయం చేయడం శరణార్థుల కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి వారికి అండగా ఉండటం అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ భాగంగా చూస్తామనీ అన్నారు. కానీ భారతదేశంలో కొన్ని సంవత్సరాలుగా అక్రమంగా ప్రభుత్వ అనుమతి లేకుండా సరిహద్దులు దాటి అక్రమంగా దేశంలో తలదాచుకుంటున్న వారితో దేశ అంతర్గత వ్యవస్థకు ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముస్లిం దేశాలు ఇలాంటి అక్రమ చొరబాటుదారులను అనుమతించవనీ అలాంటప్పుడు ఇక్కడ ఉన్న రాజకీయ పార్టీలు అక్రమ చొరబాటుదారులకు అండగా ఉంటూ ఆశ్రమం కల్పించడం ఎందుకని ప్రశ్నించారు. విదేశాలు అక్రమ చొరబాటు దారులకు కఠినంగా శిక్షలు, జరిమానాలు విధిస్తారని మనదేశంలోను అలాంటి కఠినమైన శిక్షలు అమల్లోకి తేవాలని అన్నారు. చొరబాటు దారులపై నిఘా పెట్టి వారిని వెంటనే అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ఆదేశించినా, తెలంగాణ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని ఈ వ్యవహారంపై తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చొరబాటు దారులను ఏరివేయాలన్నారు.

## కవిత లేఖ పై రాద్ధాంతం తగదు...

### తార్నాక డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కూరెల్లి నాగరాజ్ గౌడ్....



సికింద్రాబాద్: ఎమ్మెల్సీ కవిత తన లేఖ ద్వారా పార్టీలో జరుగుతున్న వాస్తవాలను తెలియజేశారని, ఆ లేఖ పై రాద్ధాంతం తగదనీ బిఆర్ఎస్ యువజన విభాగం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కూరెళ్ళి నాగరాజ్ గౌడ్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సభ విజయవంతం కావడంతో పాటు పార్టీ శ్రేణుల్లో నెలకొన్న అభిప్రాయాలను పార్టీ అధినేత కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లడానికి రాసి న లేఖ లో పూర్తిగా వాస్తవ విషయాలున్నాయన్నారు. పార్టీ క్యాడర్, నాయకుల మధ్య ఉన్న గ్యాపు ఏ విధంగా భర్తీ చేయాలి, పార్టీ పటిష్టత కు ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుంది అనే విషయాలపై పలు సూచనలతో కూడిన లేఖను రాసారని పేర్కొన్నారు. ఈ లేకపై ఇటీవల కాలంలో అనేక ప్రసార మాధ్యమాల్లో ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టుగా.. కవిత పార్టీ వీడుతున్నట్లుగా పార్టీ లో చీలిక ఏర్పడుతున్నట్లుగా అసత్య ఆరోపణలు ప్రచురిస్తూ ప్రచారం చేస్తున్నారని నాగరాజ్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. వచ్చే ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేయాలని ఏకైక ఉద్దేశంతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేక ద్వారా అధిష్టానానికి తెలియజేసిన ప్రయత్నం మాత్రమే నని అన్నారు. భవిష్యత్తులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎలాంటి నిర్ణయం తీసుకున్న తామంతా అండగా ఉంటామని స్పష్టం చేశారు.

## చెక్ పోస్ట్‌ను సందర్శించిన అదనపు డీసీపీ నర్సయ్య



సికింద్రాబాద్.: లాలాగూడ పీఎస్ పరిధిలోని మిర్జాల్గూడ టీ జంక్షన్, ఇసుక బావి ప్రాంతాల వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ కమీషనరేట్ బక్రీద్ చెక్పోస్టను ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ నర్సయ్య బుధవారం సదర్శించారు. ఈ సందర్భంగా ఆయన బక్రీద్ పండుగను పురస్కరించుకొని అన్ని పోలీసే స్టేషన్ల పరిధిల్లో చెక్ పోస్టను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జంతువుల అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ఈ చెక్పోస్టు దోహద పడుతాయన్నారు. చెక్పోస్టను సందర్శించిన వారిలో లాలాగూడ ఇన్స్పెక్టర్ రఘు బాబు, ఎస్ఐ షాహీద్ పాషాలు ఉన్నారు.





# చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

### ఐలమ్మ భవన్ ఏర్పాటు చేయాలి...

### చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీలక్ష్మి...

సికింద్రాబాద్: చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చాకలి శ్రీలక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం బాగ్ లింగంపల్లి సుందర విజ్ఞాన్ కేంద్రంలో చాకలి ఎస్సీ సాధన కమిటీ చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ సిహెచ్ రాజయ్య అధ్యక్షతన ఎనిమిదో వార్షికోత్సవ మహాసభ నిర్వహించారు. ఈ సభకు మాజీ మంత్రి ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ప్రొఫెసర్ అక్కినపల్లి పున్నయ్య, రచయిత ప్రముఖ జర్నలిస్టు నీల వెంకన్న హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా అక్కనపల్లి పున్నయ్య శ్రీలక్ష్మి లు మాట్లాడుతూ చాకలి కులాన్ని బీసీ జాబితాల నుంచి ఎస్సీ జాబితాలో చేర్చుటకు తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపాలన్నారు. రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు, ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ రిజర్వేషన్ అంశం చేర్చాలని డిమాండ్ చేశారు. వాషర్ మెన్ ఫెడరేషన్ పునరుద్ధరించి పాలకవర్గాన్ని నియమించాలన్నారు. చాకలి బందు పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు.

హైదరాబాద్ నగరంలో స్థలం కేటాయించి చాకలి ఐలమ్మ భవన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చాకలి వృత్తిదారులకు అసంఘటిత రంగ కార్మికులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. అదేవిధంగా జీవన్ నెంబర్ 17 ప్రకారం తమ చాకలి ఇనాం భూములు తమకే దక్కాలన్నారు. ప్రభుత్వం చాకలి జాతిపై జరిగే హత్యలు అత్యాచారాలు సాంఘిక పరిష్కారాలను అరికట్టాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాయల శ్రీను, రాష్ట్ర ఉపాధ్యక్షులు షర్టు వెంకటేశ్వర్లు, సాయి ఎక్కడ దొరుకు నగనూరి ఎల్లయ్య, నాగేష్, ఇంద్రాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం ద్వారా లాభసాటి వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేయాలి

**డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**

**లబ్దిదారులకు వ్యాపార నైపుణ్యాలపై సంపూర్ణ శిక్షణ**

**జూన్ 2 నాడు యువ వికాసం లబ్దిదారులకు పోసిడింగ్స్ పంపిణీ..**

**రాజీవ్ యువ వికాసం అమలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం..**




వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసి పక్కాగా గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు. రాజీవ్ యవ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు.యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువత ను వ్యాపార వేత్తలుగా మారుస్తున్నామని, ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు. ప్రభుత్వము మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అందులో యువ వికాసం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.

బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు అవసరమైన శిక్షణ సంపూర్ణంగా అందించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు.ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని , ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్ల తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు.

ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు జరగాలని ఆర్థిక జిల్లా కలెక్టర్లు యూనిట్ గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు.

ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో వయబుల్ కావాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి బిసి వెల్ఫేర్ అధికారి రాజా మనోహర్ మైనార్టీ వెల్ఫేర్ అధికారి భారతి ఈ డి ఎస్సి కార్పొరేషన్ స్వప్న ఎల్.డి.ఎం. మల్లికార్జున్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గంధసిరిలో మా ఇంటి మణిదీపం

ముదిగొండ మండలం మే 28 వాయిస్ టుడే ముదిగొండ మండల పరిధిలోని గంధసిరి గ్రామంలో ఇద్దరు ఆడపిల్లలు జన్మనిచ్చినటువంటి చల్ల స్వప్న భర్త నవీన్, అత్త,మామలను సన్మానించుటకు జిలా ఫారెస్ట్ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్,జిల్లా అధికారి మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి,తహసిల్దార్ సునీతా ఎలిజబెత్, ఎంపీడీఓ శ్రీధర్ స్వామి,సూపరింటెండెంట్ భాస్కర్ రావు, ఎంపీఓ వాల్మీకి కిషోర్, ఏసీడీపీఓ జీ శారద శాంతి,సూపర్వైజర్ రాజకుమారి , అంగన్వాడీ టీచర్లు శాంతమ్మ , రమాదేవి ,లక్ష్మి ,అర్చన, సెక్రటరీ తదితరులు హాజరై అత్తని భార్య భర్తలను సన్మానం చేసి సర్టిఫికెట్ ఇచ్చి స్వీట్ ,పండ్లు ఇచ్చి సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఫారెస్ట్ అధికారి మాట్లాడుతూ ఆడ పిల్లల తల్లి తండ్రులకు ఆడ పిల్లల విషయం లో ప్రభుత్వం ఇచ్చే స్కీమ్స్ గురించి ఆడ పిల్లలను ఏ విధంగా పెంచాలి భవిష్యత్తు ప్రణాళిక లను గురించి ,ఇతర డిపార్ట్మెంట్ అధికారులు వారి నుండి ఏమైనా లబ్ధి పొందాలంటే ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు



## నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలి

### బోనకల్లు ఎస్సై వెంకన్న వార్నింగ్

ఖమ్మం , మే 28 ( వాయిస్ టుడే ): నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని నకిలీలు అంటగడితే కేసులు నమోదు చేస్తామని బోనకల్లు ఎస్సై వెంకన్న అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా ఏసీపీ రహెమాన్ పర్యవేక్షణలో వ్యవసయశాఖ వినయ్, హరికృష్ణ గారితో కలసి మండలంలోని విత్తనాలు & ఎరువుల దుకాణాలలో, గోడౌన్లలో సంయుక్తంగా అకస్మిక తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో ఉన్న విత్తనాల స్టాక్ వివరాలను, ఎరువులు, పురుగు మందులను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాలకు సంబంధించిన బిల్లు పుస్తకాలు, డెలివరి చలాన్‌లను, మార్కెటింగ్ అగ్రిమెంట్, వచ్చిన స్టాక్, విత్తనాల విక్రయ రిజిస్టర్, లాట్ రిజిస్టర్, రైతు విక్రయ రిజిస్టర్, లైసెన్స్ సక్రమంగా వున్నాయ లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు.రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటిస్తూ ..కొనుగోలు రశీదు తీసుకోవాలని సూచించారు. డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు రైతులకు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయిచవద్దని, రైతులకు నష్టం కలిగేలా వ్యవహారింవద్దని అన్నారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## కలెక్టర్ ఆదేశాలతో బి.వి.ఆర్ క్రషర్‌ను తనిఖీ చేసిన అర్డీవో



ముదిగొండ మండలం మే 28 వాయిస్ టుడే : మండల పరిధిలోని పండ్రేగుపల్లి గ్రామ రెవిన్యూలో గల బి.వి.ఆర్ స్టోన్ క్రషర్ ను జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు ఆర్డీవో నరసింహారావు బుధవారం తనిఖీ చేశారు. మండల పరిధిలో ఖానాపురం గ్రామానికి చెందిన గ్రామస్తులు కొందరు క్రషర్ కు ఎటువంటి పర్మిషన్ లేకుండా నడుపుతున్నారంటూ కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ వెంటనే క్రషర్ కు సంబంధించిన విషయాలపై ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇవ్వటంతో ఆర్డీవో నరసింహారావు తహసిల్దార్ సునీతా ఎలిజబెత్ తో కలిసి బి.వి.ఆర్ క్రషర్ కి వెల్లి క్రషర్ కి కావాల్సిన ప్రభుత్వం నుంచి పొందిన అనుమతి పత్రాలను పరిశీలించారు. అనంతరం ఖానాపురం గ్రామస్తులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆర్డీవో వెంట ఆర్ఐలు వహీదా సుల్తానా, ప్రసన్నకుమార్, వీఆర్ఏ నాగుల్ మీరా, తదితరులు ఉన్నారు.

## సర్కారు బడుల్లో పిల్లల నమోదు పెంచుదాం

### సర్కారు బడిని బలోపేతం చేద్దాం.. టీఎస్ యుటిఎఫ్ పిలుపు

ముదిగొండ మండలం మే 28 వాయిస్ టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు , సర్కారు బడిని బలోపేతం చేద్దామని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే. రంజాన్, జిల్లా కార్యదర్శలు పి. సురేష్, ఎమ్. నరసయ్య, పిలుపునిచ్చారు.టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచాలనే లక్ష్యంతో చేపట్టిన ప్రజా జాత బుధవారం, గోకినేపల్లి,వెంకటాపురం మండల కేంద్రం ముదిగొండ, మిట్టగూడెం చేరుకుంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలపై నమ్మకంతో విద్యార్థులను చేర్పించాలని వారు కోరారు.గ్రామాల్లోని పిల్లలను వారి తల్లిదండ్రులు ఊరిలోని పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని సూచించారు.ఆర్థిక భారం తగ్గించుకుందామని, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని,కంప్యూటర్ విద్యాబోధన జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు, కార్యదర్శి ఎస్కే జహీర్, రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనం, రాగి జావా, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు.ప్రచార జాత కార్యక్రమంలో మండల బాద్యులు ఎస్. సుధాకర్ రావు, టీ రామకృష్ణ,పి. కృష్ణప్రసాద్, ఎస్కే. నాజర్, పి. జగదీశ్, శ్రీనివాస్ తిరుమలాయపాలెం బాద్యులు కేశ్య తదితరులు పాల్గొన్నారు.






## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుపై వేములవాడ యూత్ కాంగ్రెస్ నేతల హర్షం

### సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా: యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వేములవాడ కు మంజూరు చేసిన సందర్భంగా వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ న్యాత నవీన్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను వేములవాడకు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, దీనికి కృషి చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని, వేములవాడ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముందుకు వెళ్తున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ యువకుల, విద్యార్థుల కృషి చేస్తామన్నారు. అలాగే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు చిట్ల శీను, జిల్లా జనరల్ సెక్రెటరీ నాగం మురళి, నియోజకవర్గం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ఎన్నారం సాగర్, కోనరావుపేట మండల అధ్యక్షుడు బండి ప్రభాకర్, రూలర్ మండల అధ్యక్షుడు రోమల ప్రవీణ్, టౌన్ ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, గోపి గౌడ్, నక్క సాయి, దయ్యాల జాన్, అక్కి సునీల్, షేక్ ఇర్ఫాన్, సందేల శశి, మల్లారం రాజేందర్, దినేష్ గౌడ్, శేఖర్, వంశీ, మ్యాదరి జాన్సన్, రోహిత్, నాగుల ప్రవీణ్, అశోక్, చింతల్ విక్రమ్, కాసర్ల భాస్కర్, వేణు, పెంటా అక్షయ్, అజయ్, ప్రవీణ్, అన్వర్ పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## షీ రాక్స్ సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

ఖమ్మం , మే -28 ( వాయిస్ టుడే): ప్రతి మండల కేంద్రంలో దివ్యాంగ మహిళలచే షీ రాక్స్ సెంటర్ ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం రఘునాథపాలెం మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకం లో మహిళల అర్థిక ఉన్నతిని కాంక్షిస్తూ గార్లపాటి రమాబాయి కి మంజూరైన షీ రాక్స్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక భద్రత కల్పిస్తూ, దివ్యాంగులకు ఉపాధి కల్పించేలా షీ రాక్స్ పేరిట ప్రభుత్వ కార్యాలయాల వద్ద కంప్యూటర్ తో కూడిన జిరాక్స్ సెంటర్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని, ఇందులో భాగంగా రఘునాథ పాలెం మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద షీ రాక్స్ సెంటర్ ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు.

తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల వద్ద జిరాక్స్ షాపు కు మంచి డిమాండ్ ఉందని, దివ్యాంగులకు సౌకర్యవంతంగా ఉపాధి పొందే అవకాశం ఉందని అన్నారు. సిటిజన్ సర్వీస్ సెంటర్, స్కానింగ్, నామినేషన్ వంటి సౌకర్యాలతో భవిష్యత్తులో విస్తరణకు కూడా అవకాశం ఉంటుందని అన్నారు. సిటిజన్ సర్వీస్ సెంటర్, జిరాక్స్ షాపులను ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద దివ్యాంగులైన మహిళలకు ప్రతి మండల కేంద్రంలో తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ముందుగా దివ్యాంగులకు కేటాయించి జిరాక్స్ కేంద్రాలు ప్రారంభిస్తామని, అనంతరం దశల వారీగా మహిళలకు జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో షీ రాక్స్ సెంటర్ లను కేటాయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, రఘునాథ పాలెం మండల తహసీల్దార్ శ్వేత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మజ్జిగ పంపిణీ ప్రారంభించిన డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని విక్రమార్క

### హిందు ముస్లిం భాయి భాయి మత సామరస్యం వర్ధిల్లాలి

ముదిగొండ మండలం మే 28 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో యోగానంద లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం పునః ప్రతిష్ట మహెూత్సవానికి విచ్చేయుచున్న భక్తుల సౌకర్యార్థం జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ అజ్గర్ అధ్వర్యంలో ముస్లిం యువకులతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ప్రారంభించారు ఈ సందర్భంగా హిందు ముస్లిం భాయి భాయి.. మత సామరస్యం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క కుమారుడు మల్లు సూర్య విక్రమాదిత్య ,ఖమ్మం జిల్లా,ముదిగొండ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం, 29 మే 2025

## యడవల్లి యోగానంద లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం పున నిర్మాణ శంకుస్థాపన మహోత్సవంలో వెల్లివిరిసిన మతసామరస్యం



ముదిగొండ మండలం మే 28 వాయిస్ టుడే : ముదిగొండ మండలం యడవల్లి లో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం పునర్నిర్మాణ శంఖుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అజ్గర్ మరియు వారి మిత్ర బృందం వారి ఆధ్వర్యంలో పున నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన భక్తులకు మజ్జిగ వితరణ చేయడం అక్కడ వచ్చిన అందరినీ ఆకర్షించింది హిందూ దేవాలయం పునర్నిర్మాణ కార్యక్రమాలల్లో ముస్లిం సోదరులు భక్తులకు మజ్జిగ వితరణ చేయడం మత సామరస్యానికి ప్రతీక గా నిలిచింది,ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని విక్రమార్క మరియు పెద్దలు అందరూ అజ్గర్ మరియు వారి మిత్ర బృందాన్ని అభినందించారు.



## మల్లారంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

ముదిగొండ మండలం మే 28 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని మల్లారం గ్రామంలో వనం శేషు అనే తెలుగు దేశం పార్టీ అభిమాని బుధవారం తెదేపా సీనియర్ నాయకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి కొబ్బరి కాయలు కొట్టి ఘన నివాళులు అర్పించి గ్రామంలో భారీగా కళా బృందాన్ని ఏర్పాటు చేసి , సుమారు 800 మంది ప్రజలకి భోజనాలు ఏర్పాటు చేసి మండలంలో ఎన్టీఆర్ అభిమానులను తెలియజేసి వారందరి సమక్షంలో కేక్ కట్ చేసి ఆటపాటలతో కోలాట బృందాలతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## లాభసాటి వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేయాలి

**డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**

**లబ్ధిదారులకు వ్యాపార నైపుణ్యాలపై శిక్షణ**

**జూన్ 2న లబ్దిదారులకు పోసిడింగ్స్ పంపిణీ**

**జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి పొన్నం వీడియో కాన్ఫరెన్స్**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసి పక్కాగా గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలుపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమారు మాట్లాడుతూ యువ వికాసం పథకం క్రింద 5 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువతను వ్యాపార వేత్తలుగా మారుస్తున్నామని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు వేయాలని ఆదచశించారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జ్ మంత్రివర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలన్నారు. జూన్ 2 వ తేదీ రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అందులో యువ వికానం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకాడే, అదనపు కలెక్టర్ లు వైవి గణేష్, మేన శ్రీసు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## క్రైం ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన సదయ్య



హన్మకొండ, వాయిస్ టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైం నూతన ఏసీపీగా సదయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ సిఐడి విభాగంలో పనిచేస్తూ బదిలీపై వచ్చిన సదయ్య గతంలో సుబేదారి సిఐ గా, వరంగల్ ఉమ్మడి జిల్లాలో వివిధ హోదాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించారు.





# ప్రజలకు మంచి చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్న భగవంతుడు అందుకే ఋతుపవనాలు ముందే వచ్చాయి

**రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా నిధులను వెచ్చిస్తున్న ప్రజా ప్రభుత్వం**

**ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం**

**సంపద సృష్టించి, సృష్టించిన సంపద ప్రజలకు పంచడానికి ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం కొత్త పథకాలు తీసుకొస్తున్నది.**

**ఎడవెల్లి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ఎన్నికల ప్రచార కార్యక్రమం మొదలు పెడతాను.**

**ముదిగొండ మండలం, ఎడవల్లి గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయ రాజగోపురం, ముఖ మండపం, విశ్రాంతి భవనాలకు రూ. 4.75 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

ముదిగొండ మండలం మే 28 వాయిస్ టుడే :ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పంతో ప్రజాపాలన అందిస్తున్నందుకు భగవంతుడు ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి తెలంగాణ రాష్ట్రానికి ఋతుపవనాలను ఈ సంవత్సరం ముందే తీసుకొచ్చారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. భగవంతుడి ఆశీస్సులతో రాష్ట్రంలో ఇక సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు పండుతాయన్నారు. బుధవారం మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం ఎడవల్లి గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయ రాజగోపురం, ముఖ మండపం, విశ్రాంతి భవనాలకు రూ. 4.75 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా రాష్ట్ర నిధులను వెచ్చిస్తూ ప్రజా సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో సంపద సృష్టించి సృష్టించిన సంపదను ప్రజలకు పంచడానికి కొత్త పథకాలను తీసుకొచ్చి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నదని వివరించారు.

ఉద్యోగ అవకాశాలు రానటువంటి యువత స్వయం ఉపాధితో రాణించడానికి జూన్ 2న 5లక్షల మందికి రాజీవ్ వికాసం పథకం ద్వారా 8 వేల కోట్ల రూపాయలు అందిస్తున్నామన్నారు. యూపీఏ చైర్పర్సన్ సోనియాగాంధీ నేతృత్వంలో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన ఆర్ఓఎఫ్ ఆర్ చట్టం ద్వారా హక్కు పత్రాలు పొందిన గిరిజన భూములకు సౌర విద్యుత్తు ద్వారా సాగునీరందించడానికి 12,600 కోట్ల రూపాయలతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం తీసుకొచ్చి గిరిజనుల అభ్యున్నతికి పాటుపడుతున్నామని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా రేషన్ దుకాణాల ద్వారా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణి చేయడం లేదని కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమే పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రంలో నాలుగు లక్షల 50వేల మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బడ్జెట్లో నిధులు కేటాయించమన్నారు. రైతులకు 22 వేల కోట్ల రూపాయలను రుణమాఫి చేశామన్నారు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఏడాదికి 12 వేల రూపాయల సాయం అందిస్తున్నామని చెప్పారు. పంట పెట్టుబడికి ఎకరాకు రైతులకు రైతు భరోసా ద్వారా 12 వేల రూపాయలు అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడానికి లక్ష కోట్లు రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని వివరించారు. ఆరోగ్యశ్రీ 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచమన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను తీసుకొస్తూ ప్రణాళిక బద్ధంగా ప్రతి రూపాయిని ప్రజల అవసరాలు తీర్చడానికి ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వానికి భగవంతుడు చల్లని చూపులు, ఆశీస్సులు మెండుగా ఉన్నందునే వరుణ దేవుడు మన రాష్ట్రానికి ముందే వచ్చాడని అన్నారు.

**ప్రతి ఎన్నికల ప్రచారం ఇక్కడి నుంచి మొదలు పెడతాను**

ప్రతి ఎన్నికల ప్రచార కార్యక్రమం ఎడవల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు తీసుకొని ఇక్కడి నుంచే మొదలు పెడతానని అన్నారు. శ్రీ యోగనంద లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు, నియోజకవర్గ ప్రజల ఆదరణతో ఎమ్మెల్యేగా గెలుపొందడం వల్ల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బాధ్యతలను అప్పగించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో కీలక భూమిక పోషించడానికి మధిర ప్రజలు అవకాశం ఇవ్వడం వల్లే శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి 4 కోట్ల 75 లక్షల రూపాయలు తీసుకురావడంలో నాతో పాటు మీ అందరి పాత్ర ఉన్నదన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యానికి దేవాలయ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి కావాలని ఆలయంలో యాగం చేశామన్నారు.

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అపూర్వ స్వాగతం**

శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం పనుల శంకుస్థాపనకు ఎడవెల్లి గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ముదిగొండ మండల కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ ప్రజలు అపూర్వంగ స్వాగతం పలికారు. మహిళలు బోనాలు ఎత్తుకొని మంగళ హారతులతో దీవించి వీర తిలకం దిద్ది స్వాగతం పలుకగా, గ్రామ కాంగ్రెస్ శ్రేణులు క్రేన్ సాయంతో భారీ గజమాల వేసి సత్కరించారు. సన్నాయి మేళాలు, డప్పు వాయిద్యాలతో గ్రామంలో వేల మందితో భారీ ఊరేగింపు జరిగింది. ఈ ర్యాలీలో కోలాటం కళాకారుల ఆట-పాటలు, డప్పు కళాకారుల దరువులు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రచారరథం నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దంపతులు ర్యాలీలో ముందుకు సాగగా, దారి పొడవున బంతి, గులాబీ పూల వర్షం కురిపిస్తూ కార్యకర్తలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆలయం వద్దకు కుటుంబ సమేతంగా చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భట్టి దంపతులు ఆలయ అర్చకులు నిర్వహించిన హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు అర్చకులు ఉప ముఖ్యమంత్రి భట్టి దంపతులకు వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని, కుమారుడు మల్లు సూర్య విక్రమాదిత్య, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి నరసింహారావు,తహశీల్దార్ సునీతా ఎలిజబెత్,వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యం, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కందిమల్ల వీరబాబు గౌడ్,స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం మహిళా మార్ట్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల





ఖమ్మం , మే - 28 ( వాయిస్ టుడే ): మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు ప్రణాళిక బద్ధంగా డిమాండ్ సృష్టించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మంత్రి, ఖమ్మం నగరంలో 30 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన ఖమ్మం మహిళా మార్ట్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మహిళా సంఘాలు తయారు చేసిన పరికరాలు, వస్తువుల విక్రయం కూడా వారి ద్వారానే జరగాలని పట్టుదలతో జిల్లా కలెక్టర్, మహిళా మార్ట్ ను ఏర్పాటు చేశారని తెలిపారు. దళారులకు లాభం వెళ్లకుండా మహిళా సంఘాలు లాభ పడాలనే ఆకాంక్షతో ప్రభుత్వం మహిళా మార్ట్ ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాలు తయారు చేసే వస్తువులను విక్రయించేందుకు హైదరాబాదులోని శిల్ప కళారామం వేదికలో అవకాశం కల్పించారని తెలిపారు. అదే విధంగా ఖమ్మం నగరంలో ప్రయోగాత్మకంగా ఖమ్మం మార్ట్ ఏర్పాటు చేసామని తెలిపారు.

ఖమ్మం నగరంలో నాలుగు వైపులా ఉన్న నాలుగు మార్కెట్లలో కూడా మహిళా సంఘాల కోసం ప్రత్యేకంగా మార్ట్ లాంటి సౌకర్యాలను కల్పించాలని అన్నారు. ముదిగొండ మహిళలు బ్యాగులు తయారు చేశారని, బ్రాండెడ్ షాపుల కంటే చాలా బాగా ఉన్నాయని అన్నారు. మనం తయారు చేసిన వస్తువుకు వ్యాపారం జరగాలంటే అన్ని చోట్ల ప్రదర్శనలు చేయాలని మంత్రి సూచించారు. బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ వంటి జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో కూడా చిన్న, చిన్న స్టాల్స్ వంటివి ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులు మన ప్రజలు వాడుకునేలా తయారు కావాలని అన్నారు. మన వస్తువులు పక్క దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని మంత్రి తెలిపారు.

మన పిల్లలు బాగా చదువుకుంటేనే పేదరికం నుంచి బయటకు వస్తామని, పిల్లలను లింగ బేదం లేకుండా ఉన్నత చదువులు చదివించాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళలను ప్రత్యేకంగా ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మన ఖమ్మం జిల్లాలో ప్రత్యేకంగా టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్, మహిళలకు లాభం కలిగేలా అనేక కార్యక్రమాలను ప్రత్యేకంగా అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

6 నెలల క్రితం మంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల కోసం ప్రత్యేకంగా మహిళా మార్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. మహిళలకు ఉత్పత్తులు తయారు చేయడంతో పాటు వాటి ప్యాకింగ్, మార్కెటింగ్ ఎలా చేయాలి, దళారులు లేకుండా లాభం పూర్తి స్థాయిలో మహిళలకు అందాలని మార్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా సంఘాల్లోని మహిళలకు మార్ట్ నిర్వహణపై శిక్షణ కూడా అందించామని అన్నారు. ఖమ్మం నుంచి వచ్చే ఫలితాలను దృష్టిలో ఉంచుకుని మిగిలిన మున్సిపాలిటీ లలో కూడా ఇటువంటి మార్ట్ ఏర్పాటుకు భవిష్యత్తులో చర్యలు తీసుకుంటామని అన్నారు.

జిల్లాలో మహిళా సంఘాలు ఉత్పత్తి చేసే 20 రకాల వస్తువులు మన జిల్లా బ్రాండింగ్ తో ఏర్పాటు చేశామని అన్నారు. మన జిల్లా వాసుల కోసం మన మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులు ఖమ్మం మహిళా మార్ట్ లో ఎటువంటి కల్తీ లేకుండా పూర్తి నాణ్యతతో కూడిన పదార్థాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. మహిళా మార్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను మంత్రి ప్రారంభించి, టీ త్రాగారు.

అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకాష్ నగర్ 29వ డివిజన్ లో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధులు 60 లక్షల రూపాయలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులు నాణ్యతతో పది కాలాలపాటు ఉండేలా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పూనుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, ఆర్డీఓ నరసింహా రావు, పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, కార్పొరేటర్లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆత్మగౌరవం నింపేందుకే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

## గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక ఇల్లు కూడా నిర్మించలేదు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 28: పేద ప్రజల ఆత్మగౌరవం నింపేందుకే అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రభుత్వం చేపట్టిందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం మాట్లాడుతు గత ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి కోసమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చి దానిని తుంగలో తొక్కారనీ అన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ కోదురుపాక అల్లుని అని కేటీఆర్ కొదురుపాక మనవణ్ణి అని చెప్పి ఏ అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో బోయినపల్లి మండలంలో గత ప్రభుత్వం 13 కోట్లు మాత్రమే రుణమాఫీ చేసిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 4153 రైతులకు 36 కోట్ల 63 లక్షల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ దే నని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకే సబ్సిడీపై సిలిండర్ ను అందజేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు.

ఎన్నికల ముందు మీకు ఇచ్చిన మాట ప్రకారం నేడూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీ నియోజకవర్గంలోని పేద వారికి స్వంత ఇంటి కల సాకారం చేయడానికి నియోజక వర్గం లో 3500 ఇల్లు మంజూరు చేయగా బోయినపల్లి మండలానికి 818 ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. పేదలకు అపన్న హస్తనం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందనీ అన్నారు.

ప్రతి లబ్ధిదారులు 400 గజాలు తగ్గకుండా 600 గజాలకు మించ కుండా నిర్మాణం చేసుకోవాలనీ దశల వారీగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అధికారులకు వచ్చి చూసి కొలతలు తీసుకొని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. త్వరలో భూమి లేని వారికి భూమి ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తామని ప్రతి లబ్ధిదారులు వెంటనే ఇల్లు నిర్మాణం చేపట్టాలన్నారు.

ప్రతీ పేద వారి కల స్వంత ఇంటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుందనీ వచ్చే దసరా దీపావళి మి స్వంత ఇంట్లో జరుపుకోవాలనీ తొందరగా మీరు ఇల్లు నిర్మాణం చేపట్టాలన్నారు. గత ప్రభుత్వంలో నాయకులకే పథకాలు అందమని కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓటు వేసిన వేయకుండా ఏ పార్టీ కార్యకర్తలైన నాయకులైన ఆరులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేసుడే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ పథకం నిరంతర ప్రక్రియ అని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మంచి అధికారి జిల్లా కు దొరికారని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను పొగిడారు.

ఇన్ని మంచి పనులు చేస్తున్న ప్రభుత్వం పై కొందరు కావాలని అభాండాలు వేస్తున్నారనీ ఎవరు కూడా నమ్మి మోసపోవద్దు అని అన్నారు. ఇంకో 10 ఏళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందుతాయి అన్నారు. అనంతరం కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులు మూడు నెలల్లో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని నాలుగు విడతల్లో డబ్బులు వారి ఖాతాల్లో పడతాయని అన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందని అన్నారు. జిల్లాలో ఎక్కడలేని విధంగా కార్యక్రమం ఏర్పాటు చేసిన ఎంపీడీవో జయశీలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల, తాసిల్దార్ నారాయణరెడ్డి. ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్. సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా బి సి సెల్ అధ్యక్షులు కూస రవీందర్, ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు జోగిన పల్లి వెంకట రామారావు, మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, పంచాయతీరాజ్ అధికారులు కార్యదర్శులు మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు



## పిడుగు పాటు తో రెండు ఎద్దులు మృతి

### దేశట్టి వీర మల్లయ్య ను పరామర్శించి ఆర్థిక సహాయం అదజేసిన తుడి లచ్చన్న

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 28: గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామంలో రైతు దేశట్టి వీరమల్లయ్య చెందిన రెండు ఏడ్లు మూడు రోజుల క్రితం పిడుగుపాటు తో మృతి చెందాయి.ఈవిషయం తెలిసిన వెంటనే గ్రామానికి వెళ్లి వారి కుటుంబం ను పరామర్శించి.వారికి 10000 ఆర్థిక సహాయం అందజేసిన తుడి లచ్చన్న ఆయన వెంట మాజీ సర్పంచ్ జోగి సాగర్, ఠాగూర్ మరియు టీ ఎల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## ధూప దీప నైవేద్య అర్చకుల ఆత్మీయ సమ్మేళనం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 28: రాజన్న సిరిసిల్ల జిల్లా ధూప దీప నైవేద్య అర్చకుల ఆత్మీయ సమ్మేళనం బోయిన్పల్లి మండలంలోని యాదరామయ్య ఫంక్షన్ హాల్ కోత్తపేటలో జరిగింది. ఇందులో జిల్లా గౌరవాధ్యక్షులు కొండమాచార్యులు అధ్యక్షులు పార్థసారథి శర్మ ప్రధాన కార్యదర్శి పరాన్ కుషం రమేష్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు అర్చకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అద్యక్షుడు మాట్లాడుతూ దూపదీప నైవేద్య అర్చకులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి వినతి పత్రం ఇవ్వాలని తీర్మానించారు. ప్రధాన కార్యదర్శి పరంకుశం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ధూప దీప నైవేద్య అర్చకుల నియామకంలో కమిటీ నిర్ణయించే కమిటీ లో, జిల్లా కమిటీ నుండి అర్చకులను తీసుకోవాల్సిందిగా ప్రభుత్వం యోచించాలని అన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం మర్రిగూడెం గ్రామ అధ్యక్షుడి నియామకం



హుజూర్ నగర్ మే 28 (వాయిస్ టుడే ప్రతినిధి): జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ మండలం మర్రిగూడెం గ్రామ అధ్యక్షుడిగా కడియాల అశోకు ని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు బుధవారం పట్టణంలోని బీసీ భవన్లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు ఐక్యతతో ముందు కొనసాగాలని, 52 శాతం ఉన్న బీసీలకు రాష్ట్రంలో దేశంలో దక్కవలసిన వాటా అందటం లేదని న్యాయంగా రావాల్సిన వాట కోసం బీసీలు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించాలన్నారు, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బిసి కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీలోని 28 వార్డులలో వార్డ్ కమిటీలు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు , మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, , పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి గోపాలపురం గ్రామ అధ్యక్షులు కాలువ వెంకటేశ్వర్లు హుజూర్నగర్, వార్డు ఇన్చార్జులు యుగంధరాచారి, శెట్టి శ్రీనివాస్, కొత్తూరి బ్రహ్మాచారి, కోలపాటి వెంకటేశ్వర్లు, కర్నే కృష్ణ, అన్నదానం గోపి, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పూసాల స్మశాన వాటికలో సౌకర్యాల కల్పనకు కృషి

### -మున్సిపల్ కమిషనర్ నియాజ్ మహమ్మద్

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మే-28వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల స్మశాన వాటికలో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ తెలిపారు. బుధవారం స్థానిక స్మశాన వాటికలో సౌకర్యాలను మెరుగు పరిచారు బోర్వెల్ నిర్భయోగంగా ఉండడంతో దానిని ఆధునికరించి అందుబాటులోకి తీసుకువచ్చారు. స్మశాన వాటిక చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో తొలగించి పరిసరాలను పరిశుభ్రపరిచారు. అనంతరం మాట్లాడుతూ, పూసాల పరిధిలోని ఎవరైనా మృత్యువాత పడినప్పుడు దహన, ఖననం చేసేటప్పుడు స్మశాన వాటికకు వచ్చే వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలుమార్లు తమ దృష్టికి తీసుకురాగా తక్షణమే పరిసరాలను పరిశుభ్రపరిచి ఆధునికరించామన్నారు. త్వరలోనే పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు సాకారంతో మరిన్ని సౌకర్యాలు మెరుగుపరిచే విధంగా కృషి చేస్తామన్నారు.

## ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

### “రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి”





చేవెళ్ల... మే 28(వాయిస్ టుడే)షాబాద్ మండలం అంతారం, షాబాద్ హెడ్ క్వార్టర్, సంకేపల్లి గూడా,నగర్ కుంట, హైతాబాద్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు చేవెళ్ల శాసనసభ్యుడు కాలే యాదయ్యతో కలిసి భూమి పూజ చేసి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ సర్టిఫికెట్ అందించిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ , సరదా నగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి , మాజీ ఎం.పీ.టీ.సీ కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి, తమ్మలి రవీందర్,ఖజామియా పటేల్, నరేందర్ రెడ్డి, మహేందర్ గౌడ్, జంగయ్య, లింగం, సంజీవ రెడ్డి,అధికారులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు...

## గోల్డ్ స్టార్ సేవా ప్రతిభ అవార్డుకు ఎంపికైన కానిస్టేబుల్ జయరాజు



కాజీపేట, వాయిస్ టుడే: వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మడికొండ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న జి. జయరాజు చేస్తున్న వివిధ సమాజ సేవలను గుర్తించిన మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారి గోల్డ్ స్టార్ సేవా ప్రతిభ అవార్డు 2025 కి జయరాజును ఎంపిక చేయడం జరిగింది. ఈనెల 31న హైదరాబాదులోని త్యాగరాయ ఘనసభ నందు మెగా హెల్పింగ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శిరీష చేతుల మీదుగా ఈ అవార్డును జయరాజు అందుకొనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డుకు తనను ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉందని, మెగా హెల్పింగ్ ఫౌండేషన్ కు జయరాజు ధన్యవాదాలు తెలియజేశారు.

## రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు...



ఇల్లందకుంట మే 28 (వాయిస్ టుడే): శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఇల్లందకుంట మండల కేంద్రంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ఖరీఫ్ సీసన్ లో రైతులకు జీలుగా విత్తనాలను సబ్సిడీ పై పంపిణీ చేస్తుందన్నారు. ఇల్లంతకుంట ,సిరిసేడు, మల్యాల గ్రామాలలో 100 క్వింటాల జీలుగు బస్తాలు ఉన్నాయన్నారు. అవసరం ఉన్నటువంటి రైతులు వినియోగించుకోవాలన్నారు .మన ఇల్లంతకుంట మండలంలో అత్యధికంగా వరి సాగు చేస్తున్నారని, ఎరువుగా వాడే జీలుగ విత్తనాలు సబ్సిడీపై కొనుగోలు చేసి ప్రతి యేటా మే నెల రైతులకు సరైన సమయం అని ఈ సంవత్సరం రుతుపవనాలు ముందుగా వస్తున్నాయని వాతావరణ శాఖ పలుమార్లు సూచించిందన్నారు . జీలుగా విత్తనాలను రైతులకు సరఫరా చేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిగా నిమగ్నమయ్యారన్నారు. రైతులకు ఎలాంటి అవసరాలు ఉన్న సంబంధిత వ్యవసాయ శాఖ ఏవో,ఏఈఓ గార్లను సంప్రదించాలని అన్నారు. జీలుగు విత్తనాలు పొలంలో చల్లడం ద్వారా ఎరువుగా మారి అధిక పంట దిగుబడి వస్తుంది అన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు ఇష్టానుసారంగా కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట మే 28 (వాయిస్ టుడే): జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరుగుతున్నాయని రోడ్డెక్కిన గ్రామస్తులు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ఇష్టానుసారంగా తమ బంధువులకు వారికి అనుగుణంగా ఉన్నవారికి ఇంద్రమ్మ ఇళ్లను కేటాయించడం జరిగింది అని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించలేదు అని గ్రామస్తులు గ్రామ కార్యదర్శిని నిలదీయగా, గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ కమిటీ ఇచ్చిన వారిని ఎంపిక చేయడం జరిగింది. మా చేతిలో ఏమీ లేదు అని తెలిపారు. గ్రామ కార్యదర్శి మాటలు విన్న గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించారు కార్యక్రమాల్లో దూడపాక సుశీల తాళ్లపల్లి నాగరాజు ఎండి షాన్ పాషా రేళ్ళ తిరుపతి అంబాల సమ్మక్క దేవునూరి విజయ అంబాల భారత సంద గళ్ళ మమత అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## చందుపట్ల వెంకటేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### టోర్నమెంట్ ప్రారంభించిన చందుపట్ల జనార్దన్

హుజురాబాద్ మే 28 (వాయుస్ టుడే): హుజురాబాద్ మండల పరిధిలోని పోతిరెడ్డిపేట గ్రామంలో చందుపట్ల వెంకటేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన తండ్రి మరియు తెలంగాణ బీసీ సిటిజన్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు చందుపట్ల జనార్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు యువతలో మంచి క్రమశిక్షణను ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని అంతేకాకుండా శారీరకంగా, మానసికంగా ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరంధాములు ఉపసర్పంచ్ రాజేందర్ మంతెన సురేందర్ మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న తుడి లచ్చన్న

### పదివేల ఆర్థిక సాయం



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 28: చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన దికొండ లక్ష్మిరాజం గత పదిరోజుల క్రితం గుండె పోటు తో మరణించాడు.విషయం తెలిసిన వెంటనే తుడి లచ్చన్న మరియు తుడి లచ్చన్న యువసేన ఆధ్వర్యంలో 10000 రూపాయలు కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు.ఈకార్యక్రమంలో ఠాగూర్ మరియు టీ ఎల్ యువసేన నాయకులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్‌లో ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి మే 29 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా ఈరోజు హుస్నాబాద్ పట్టణంలో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ ఎన్టీ రామారావు గారి 102 జయంతి వేడుకలు హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఫోటోకు పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది, అనంతరం హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా తన నటన ద్వారా అదే విధంగా రాజకీయాల్లో ప్రవేశం చేసి,తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించుకొని సంక్షేమం అంటే తెలుగుదేశం అని తెలుగుదేశం అంటే సంక్షేమమని బడుగు బలహీన వర్గాలకు ముఖ్యంగా బీసీలకు రాజ్యాధికారం సిద్ధించడంలో ముఖ్యపాత్ర పోషించిన పార్టీ తెలుగుదేశం అని అంతేకాకుండా సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో ఉంటారని,తెలుగుదేశం పార్టీ శిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతుందని చంద్రబాబు గారి నాయకత్వంలో తిరిగి తెలంగాణలో కూడా పార్టీ పూర్వవైభవం సాధిస్తుందని దీంట్లో ఎటువంటి సందేహం లేదని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బత్తుల శంకర్,కార్యదర్శి ఆకుల వెంకటేష్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయ శర్మ గారు సీనియర్ నాయకులు మల్లాగౌడ్, తాళ్లపల్లి రవీందర్ నాయకులు నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## కష్టకాలంలో పార్టీని వీడని వారికి పదవులు ఇవ్వాలి

### కాంగ్రెస్ మండల కార్యదర్శి: మాడుగుల సంపత్ కుమార్



భీమదేవరపల్లి, మే 28,( వాయిస్ టుడే ప్రతినిధి ) కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ ఎదుగుదల గురించి అప్పుడు ఉన్న ప్రభుత్వ నిరంకుశ పాలనను ఎత్తిచూపుతూ నిరసన కార్యక్రమాలు తెలుపుతూ ధర్నాలు చేసినటువంటి కార్యకర్తలను పార్టీని పట్టుకొని అప్పుడున్న ప్రభుత్వాలు ఎన్నో ఒత్తిళ్లు చేసి పార్టీలు మారాలని మానసికంగా హింసించిన పార్టీని పట్టుకొని పార్టీ సిద్ధాంతంతో ముందుకుపోయిన కార్యకర్తలను ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వారిని గుర్తించి వారికి ఉన్నత పదవులు ఇచ్చి గౌరవించాల్సింది గా కాంగ్రెస్ భీమదేవరపల్లి మండల కార్యదర్శి మాడుగుల సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతలో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అలాగే ఏఐసీసీ ,పీసీసీ పిలుపుమేరకు ప్రభుత్వాన్ని ఎండగట్టే విషయంలో ప్రజల కోసం ఎప్పుడు ముందుండే నాయకత్వాన్ని నిర్మించే విధంగా తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సూచనల ప్రకారం 2017 నుండి పనిచేసే కాంగ్రెస్ కార్యకర్తలకు ఉన్నత పదవులు రాబోయే స్థానిక సంస్థలలో పార్టీ టికెట్లను గాని కేటాయించాలని ఎందుకంటే పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి నాయకత్వాన్ని బలపరిస్తే రాబోయే రోజులలో పార్టీని వెన్నుదన్నుగా ఉన్న కార్యకర్తను ఎప్పుడైనా పార్టీ గుర్తిస్తారని ప్రతి కార్యకర్త గ్రహిస్తాడని మంచి నిర్ణయాన్ని తీసుకున్నటువంటి అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ఈ సందర్భంగా గుర్తు చేయడం జరుగుతుందన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట వీర్నపల్లి మండలాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య బుధవారం పిలుపునిచ్చారు. ఈ మేరకు ఇందిరమ్మ నిర్మాణాలు అన్ని గ్రామాలలో ప్రారంభం అయినాయని ఇంకా ప్రారంభం కానీ ఇండ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని అన్నారు. 30 రోజుల వ్యవధిలో ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించినట్టుగా గృహ నిర్మాణ సంస్థ అధికారుల రికార్డుల ప్రకారం నమోదు కావాలన్నారు అలాగే ఇంకా ఎవరైనా పేదవారు ప్రస్తుతం ఇల్లు కట్టుకునేందుకు సిద్ధంగా ఉంటే వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు ఎల్ వన్ ఎల్ టు ఎల్ త్రీ ల కింద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను విభజన చేయడం జరిగిందన్నారు. మొదటి దఫా లో ఎల్ వన్ లో ఉన్న వాటిని మాత్రమే నిర్మాణాలకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు కానీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు ఎల్ వన్ ఎల్ టు ఎల్ త్రీ ఎందులో ఉన్న ఖాళీ స్థలం ఉండి ఇంటి నిర్మాణానికి సిద్ధపడితే వారికి వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు ఇప్పటికే కొంతమంది బేస్మెంట్ లేవల్ ఉన్నవారికి కోసం ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ ద్వారా అనుమతి కోసం లేక పంపించడం జరిగిందన్నారు. వర్షాకాలం దృశ్య ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలన్నారు ఎక్కడ ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఇబ్బంది ఏర్పడిన సంబంధిత అధికారులను లేదా ఇందిరమ్మ కమిటీ సభ్యులను సంప్రదించి ఇసుకకు ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు సదుపాయం కల్పిస్తామన్నారు.

## సామాన్యులకు ఇసుక అందుబాటులో ఉంచాలి

### ప్రభుత్వం మరియు అధికారులు స్పందించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరిక

### -మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంచాలని ఎల్లారెడ్డిపేట మండల తహసిల్దార్ సుజాతకు బొప్పాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. గతంలో సామాన్యులకు 1500 నుండి 1800 వరకు ఇసుక దొరికేదని ఇప్పుడు ఇసుకపై ఆంక్షలు విధించడంతో 3500 నుండి 5000 రూపాయల వరకు ఇసుక దళారులు అమ్ముకుంటున్నారని దీంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కొండ రమేష్ గౌడ్ ఆరోపించారు. వెంటనే మండల తహసిల్దార్ స్పందించి సామాన్యులకు ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని కోరారు. వెంకటాపూర్, పదిర, నారాయణపూర్ గ్రామాలలో ఇసుక రీచ్ లో ఏర్పాటు చేసి ప్రజలకు ఇసుకను అందుబాటులో ఉంచాలని కోరారు ప్రభుత్వం మరియు అధికారులు స్పందించకపోతే లబ్ధిదారులతో ఆందోళన చేస్తామని హెచ్చరిక చేశారు.

# అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేసి, లబ్దిదారులకు ఇవ్వాలి: బీజేపీ డిమాండ్

**ఆర్ అండ్ బి డీఈ గారికి వినతి పత్రం అందజేసిన లబ్దిదారులు మరియు బీజేపీ నాయకులు...**

**అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేసి, ఇవ్వకపోతే పెద్దయెత్తున ఆందోళన నిర్వహిస్తాం - బీజేపీ హెచ్చరిక...**



వాయిస్ టుడే ప్రతినిధి మే 29 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో హుస్నాబాద్ పట్టణంలోని సమీకృత భవనంలోని ఆర్ అండ్ బి డీఈ నరేందర్ గారికి అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ, లబ్దిదారులు మరియు బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం పట్టణంలోని శివారిలో డబుల్ బెడ్ రూం ఇండ్ల కట్టి 96 మందికి మంజూరైన లబ్దిదారులకు పట్టాలు ఇచ్చారు. కానీ స్లాబ్, గోడలు పెట్టి అసంపూర్తిగా ఉంచారు. దాంట్లో లబ్దిదారులు ఉండాలంటే కనీస సౌకర్యాలు లేవు. ఫ్లోరింగ్, కీటికిలు, డోర్లు, కరెంట్, ప్లంబింగ్, ఇతర ప్రధాన పనులను చేయకుండా వదిలేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల 3 ఏళ్లు గడుస్తున్నా, ఆ పనులను పట్టించుకున్న నాధుడు లేదు. అనేక సార్లు లబ్దిదారులు మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి, అధికారులకు విన్నవించన్న ఎవరు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు, కాంగ్రెస్ పార్టీ కూడా చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. పేద, మధ్యతరగతి ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వం వహిస్తుందన్నారు. ఇండ్లు మంజూరైన లబ్దిదారులకు దాంట్లో ఉండాలనే కళను గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం నెరవేరుస్తామని గప్పలు కొట్టి ఈ రకంగా వారిని అద్దె ఇంట్లోనే ఉండేలా చేయడం పేద , మధ్యతరగతి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడటమేనని అన్నారు.

వెంటనే స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ గారు చొరవ తీసుకుని అధికారులతో మాట్లాడి, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేసి లబ్దిదారులకు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో లబ్దిదారుల కుటుంబాలతో కలిసి పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, క్యాంపు కార్యాలయం ముట్టడి సైతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, మండల అధ్యక్షుడు ఇటిక్యాల కుమారస్వామి, బీజేవైయం పట్టణ ఉపాధ్యక్షులు పెద్ది శ్రీనివాస్, లబ్దిదారులు గడిపె శారద, ఆనంద్, సిహెచ్ పద్మ, రుక్మవ్వ, సుదీర్, శారద, రాధ, ఎండీ. పాజూ రాదన్, ప్రవీణ్, కళా, రవళి, ఎండి. రోకియా , శ్రీనివాస్ కోమల, కస్తూరి, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మే.28 (జడ్చర్ల) : నవాబ్ పేట్ మండలంలో నీ గురుకుంట గ్రామం ఐ.కె.పి, ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను, ప్రాథమిక వ్యవసాయ సంఘం ద్వారా (పి.ఎ.సి.ఎస్) కొల్లూరు గ్రామం లో ఏర్పాటు చేసిన

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ల ను కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం తనిఖీ చేశారు. గురుకుంట గ్రామం ఐ.కె.పి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తేమ శాతం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తేమ,నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం ను త్వరగా కొనుగోలు కేంద్రంకు టాగ్ చేసిన రైస్ మిల్లకు రవాణా చేయాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం పరిమాణం, రవాణా గురించి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా టార్పాలిన్స్ , గన్ని సంచులు, అందుబాటులో ఉంచుకోవాలని, సూచించారు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. తర్వాత ప్రాథమిక వ్యవసాయ సంఘం (పి.ఎ.సి.ఎస్) కొల్లూరు గ్రామం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను తనిఖీ చేశారు కేంద్రంలో ధాన్యం లోడ్ చేసిన లారీలను పరిశీలించారు రైతులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ విక్రమ్

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మే.28 (జడ్చర్ల ) : నవాబుపేట్ మండలంలో అక్రమ ఇసుక రవాణా అనుమతులు లేకుండా చట్ట విరుద్ధంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మండల ఎస్ఐ విక్రమ్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.మండల పరిధిలోని ఏ గ్రామంలోనైనా,ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే వారిపై కేసులు నమోదు చేస్తూ,సదరు వాహనాన్ని సీజ్ చేస్తామని,ఆయన అన్నారు.

## జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. బుధవారం రోజు కలెక్టర్ ఛాంబర్ లో అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. జూన్ 2న జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీం, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, వ్యవసాయం, వైద్యారోగ్యం తదితర శాఖ ల నివేదిక వివరాలు తెలపాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ లక్ష్మినారాయణ,డీఆర్డీఓ నాగిరెడ్డి, , కలెక్టరేట్ ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ చట్టాలపై అవగాహన సదస్సు




వాయిస్ టుడే ప్రతినిధి మే 29 హుస్నాబాద్ : నియోజకవర్గం సిద్దిపేట జిల్లా కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని "నాగ సముద్రాల గ్రామంలో" ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కార్మికులకు వద్దకు వెళ్లి మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, సోషల్ మీడియా గురించి, అపరిచిత వ్యక్తుల గురించి, సామాజిక రుగ్మతల గురించి, అవగాహన కల్పించిన కోహెడ ఏఎస్ఐ బాలగంగాధర్ తిలక్, హుస్నాబాద్ షీటీమ్ బృందం

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి వాట్సప్ కు వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దు ఎవరైనా బ్యాంకు అధికారులని మాట్లాడితే బ్యాంకు ఎకౌంటు డీటెయిల్స్ ఎవరికీ తెలుపవద్దు చాలా జాగ్రత్తగా ఉండాలి అనుకోకుండా ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 ఫిర్యాదు చెయ్యాలి. జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలి. మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుంది.

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.**

అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు

ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాము అది ఇస్తాము కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారు జాగ్రత్తగా ఉండాలి. ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు.

సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. పిల్లలను వేసవికాలం అయినందున ఎటుపడితే అటు మరియు ఈతకు పంపవద్దని సూచించారు. రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుంది జాగ్రత్త పడాలి మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన కోహెడ ఏఎస్ఐ బాలగంగాధర్ తిలక్, షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ,